



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 163 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 22 ఫిబ్రవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


## ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్



**వాషింగ్టన్ :** అమెరి కాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సంస్థ డైరెక్టర్‌గా భారత సంతతికి చెందిన కశ్యప్ పటేల్ నియమితుల య్యారు. సెనెట్‌లో జరిగిన ఓటింగ్‌లో 51-49 ఓట్ల తేడాతో కశ్యప్ గెలిచారు. డెమొక్రటిక్ పార్టీ ఎంపిలందరూ కశ్యప్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. ఎఫ్‌బిఐకి తొమ్మిదవ డైరెక్టర్‌గా ఆయనను నియమిస్తూ మిగతా 2

## గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 23న నిర్వహిస్తున్న గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులు ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఏపీపీఎస్సీ, రెవెన్యూ, ఇంటర్మీడియట్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఈనెల 23, ఆదివారం ఉదయం, మధ్యాహ్నం రెండుపూటలా పరీక్ష జరుగుతుందన్నారు. 9,379 మిగతా 2

**నేటి సాయంత్రం నుంచి 23వ తేదీ సాయంత్రం వరకు 144 సెక్షన్ అమలు.. ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారుల అప్రమత్తతతో వ్యవహరించాలి జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

### ప్రపంచ దేశాల మధ్య విభేదాలు విచ్ఛిన్నానికి దారితీయకూడదు

**మంత్రి జైశంకర్**



**దక్షిణాఫ్రికా :** ప్రపంచ దేశాల మధ్య విభేదాలు వివాదాలుగా మారి విచ్ఛిన్నానికి దారితీయకూ డదని భారత కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జై శంకర్ కోరారు. దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న మంత్రి జై శంకర్ జి-20 విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ రాబోయేకాలంలో కృత్రిమ మేథ, ఎలక్ట్రిక్ వాహనాలు మిగతా 2

### పెండింగ్‌లో వున్న పెన్షన్, జీపీఎఫ్‌ల పరిష్కరిస్తాం



3

## నాడు జగన్ సర్కారు 'రీ సర్వే' తప్పులు నేడు కూటమి ప్రభుత్వానికి తిప్పలు

# తేల్చకపోతే ముంచేస్తారు..!




*విశాఖ జిల్లా మధురవాడలో ఎప్పుడో 18 ఏళ్ల కిందట రాజీవ్ స్వగృహ ప్రాజెక్టుకు 48 ఎకరాల భూమి ఇచ్చారు. ఈ ప్రాజెక్టు కూడా పూర్తయింది. రాజీవ్ స్వగృహ కింద ప్లాట్‌లు కొనుగోలు చేసినవారు సర్కారుకు రూపాయి కూడా బాకీలేరు. చెల్లింపులు పూర్తయ్యాక ఎన్ఓసీలు తీసుకున్నారు. అయినా రెవెన్యూ అధికారులు రీ సర్వేలో ఆ భూమిని 22(ఏ)లో చేర్చారు. ఇది అన్యాయమని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియానే చెబుతున్నారు. తక్షణమే ఆ భూమిని 22(ఏ) నుంచి తొలగించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అయినా ఏం ఉపయోగం? రెవెన్యూ శాఖ స్పందిస్తే కదా!*

- రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా భూసమస్యలే
- పరిష్కారానికి కూటమి సర్కారు సకల యత్నాలు
- పరిష్కారంలో అధికారుల అలసత్వం
- కొన్నిచోట్ల కాసుల కోసం కొర్రీలు
- కొత్త చిక్కులూ తెస్తున్న రెవెన్యూ సిబ్బంది
- సమస్యల పరిష్కారంలో మందగమనం
- సమూల మార్పులు తేవాలంటున్న నిపుణులు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఏ మూలకు.. ఏ జిల్లాకు వెళ్లినా భూ సమస్యలే. వందలు, వేలు కాదు.. ఏకంగా లక్షల్లో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రెవెన్యూ శాఖకు సంబంధించి ఏకంగా 3.80 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 70 శాతం జగన్ సర్కారు చేపట్టిన రీ సర్వే తర్వాత వచ్చిన సమస్యలు కాగా, అందులో సింహభాగం 22 (ఏ) జాబితాకు సంబంధించినవే. జగన్ సర్కారు చేసిన తప్పులు సరిదిద్దాల్సిన భారం కూటమి ప్రభుత్వంపై పడింది. అయితే ఫిర్యాదులు గుట్టల్లా పేరుకుపోతున్నాయే కానీ పరిష్కారం కావడం లేదు. కూటమి మిగతా 2

### అదానీ అంశం వ్యక్తిగత వ్యవహారం కాదు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** అదానీ అంశం వ్యక్తిగత వ్యవహారం కాదని, దేశానికి సంబంధించిన అంశమని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పునరుద్ఘాటించారు. తన పార్లమెంటరీ నియోజకవర్గం రారుబరేలీలోని లాల్‌గంజ్ ప్రాంతంలో శుక్రవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. అదానీ మిగతా 2

### మిర్చికి రూ.11,600కు పైగా మద్దతు ధర

**కేంద్రానికి మంత్రి రామ్మోహన్ నాయుడు విజ్ఞప్తి**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** మిర్చి క్వింటా ధర రూ.11,600కు పైగా పెంచాలని కోరామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. శుక్రవారం నాడిక్కడ కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలో మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయశాఖ అధికారులు మిగతా 2

## దీదీ మీదకు పవనాస్త్రం ?



**కోల్‌కతా :** పశ్చ బెంగాల్ ముఖ్యమంత్రి తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి అయిన మమతా బెనర్జీని మాజీ సీఎం చేయాలన్నది బీజేపీ పట్టుదల. ఆమె వరసగా మూడుసార్లు పశ్చిమ బెంగాల్ నుంచి సీఎం అయ్యారు. 2011లో తొలిసారి ముఖ్యమంత్రి అయిన ఆమె ఆ తర్వాత 2016లో రెండోసారి గెలిచారు. 2021లో మరోసారి విజయఢంకా మోగించారు. అయితే నాలుగవ సారి కూడా తానే సీఎం అని ఆమె ధీమాగా ఉన్నారు. కానీ ఈసారి బెంగాల్ గద్దె మీద బీజేపీ జెండా ఎగిరి తీరుతుందని కాషాయదళం గట్టి విశ్వాసంతో ఉంది. మమతా బెనర్జీ పట్ల జనాదరణ బాగా తగ్గిందని పదిహేనేళ్ళ పాలన తరువాత ఎటూ యాంటీ ఇంకెంబెన్సీ ఉంటుందని బీజేపీ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నారు. మరో వైపు మిగతా 2

## మహిళల ఫోన్లు రికార్డు చేస్తారా?

### ఎస్పీ ఇది కరెక్ట్ కాదు : పేర్ని నాని వార్నింగ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈ కేసు ఎఫెక్టో ఏమో గానీ కొంతకాలంగా పేర్ని రాజకీయంగా సైలెంట్ అయ్యారు. ఎప్పుడు ప్రతిపక్షం తరపున మాటల టపాసులు పేల్చే పేర్ని మౌనం దాల్చడం అనేక చర్చలకు దారితీసింది. వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. తన ఫోన్ ట్యాప్ చేసి సంభాషణలను రహస్యంగా వింటున్నారని ఆరోపించారు. క్రిష్ణా జిల్లా ఎస్పీ కనుసన్నల్లోనే పోలీసులు తన ఫోన్ ట్యాప్ చేస్తున్నట్లు పేర్ని నాని అనుమానం వ్యక్తం చేశారు. తాను ఫోన్ ట్యాపింగులకు భయపడే వ్యక్తిని కానని తెగేసి చెప్పారు. ఉమ్మడి మిగతా 2



### రైతులతో నేడు కేంద్రం చర్చలు

**14న జరిగిన చర్చలకు కొనసాగింపు**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** రైతులతో కేంద్ర ప్రభుత్వం శనివారం చర్చలు జరపనుంది. ఈ సమావేశం గురించి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ పూర్ణ చంద్ర కిషన్ రైతు నాయకులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్, సర్వాన్ సింగ్ పాంధర్‌లకు లేఖ పంపారు. 'ఫిబ్రవరి మిగతా 2

### డ్రోన్స్ కెమెరాలతో నేరాలకు చెక్కు పెడుతున్న కాకినాడ జిల్లా పోలీస్‌లు



3

### ఆగండి.. తొందరెందుకు?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. కూటమికి కొరుకుడు పడట్లేదా? ఆయనపై కేసులు పెట్టాలని.. జైలుకు పంపించాలని కొందరు చిత్తూరు జిల్లా నాయకులు పట్టుబడుతు న్నారు. మీరు ఊ.. అంటే మేం ఫిర్యాదులు చేస్తాం! అంటూ.. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఓ నాయకుడు మిగతా 2

### బాబు.. తగ్గేదేలే

**ఎన్ని కేసులుకైనా రెడీ జగన్ సెన్సేషనల్ ట్వీట్**



ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి వెళ్లిన ముఖ్యమంత్రి మిర్చి రైతుల కోసమే వెళ్లినట్టుగా యథావిధిగా కలరింగ్ ఇస్తున్నారని ఎక్స్ లో జగన్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం పెట్టే కేసులకు తాను భయపడనని, ఎన్ని కేసులు మిగతా 2



### ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత్

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** రైతులతో కేంద్ర ప్రభుత్వం శనివారం చర్చలు జరపనుంది. ఈ సమావేశం గురించి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ పూర్ణ చంద్ర కిషన్ రైతు నాయకులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్, సర్వాన్ సింగ్ పాంధర్‌లకు లేఖ పంపారు. 'ఫిబ్రవరి 14న చండీగఢ్‌లో ఎస్‌కెఎం (నాన్-పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా మిగతా 2

### బర్డ్ ఫ్లూ పై దుష్ప్రచారాలు చెయ్యడం సరికాదు



3

## ఢిల్లీ రిమోట్ కంట్రోల్‌ను అంగీకరించం

**యుజిసి ముసాయిదా నిబంధనలపై ప్రతిపక్షాల ఆగ్రహం.. రాష్ట్రాల హక్కులు కేంద్రం హరిస్తోంది : పినరయి**




**తిరువనంతపురం :** యుజిసి ముసాయిదా నిబంధనలపై ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశాయి. ఈ నిబంధనలు ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను హరిస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'ఢిల్లీ రిమోట్ కంట్రోల్'ను అంగీకరించేది లేదని స్పష్టం చేశాయి. తెలంగాణ, తమిళనాడు, కేరళ, జార?ండ్ వంటి బిజెపియేతర పార్టీల పాలనలోని రాష్ట్రాలు గురువారం తిరువనంతపురంలో జాతీయ సదస్సు నిర్వహిం చాయి. ఇది యుజిసి ముసాయిదా నిబంధనలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు నిర్వహించిన రెండో సదస్సు. ఈ నెల ఐదవ తేదీన బెంగళూరులో జరిగిన మొదటి సమావేశానికి హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, కేరళ, జార?ండ్ సహా ఆరు రాష్ట్రాల ఉన్నత విద్యా శాఖ మంత్రులు హాజరయ్యారు. తిరువనంతపురం సదస్సుకు కేరళ ఆతిథ్యం మిగతా 2

## మిర్చి మంట - టమాటా తంటా..

### కూటమికి కునుకు కరువు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి సర్కారుకు సెంటిమెంటుతో కూడిన తీవ్ర సమస్య తెరమీదికి వచ్చింది. నిత్యావసరాల్లో కీలకమైన టమాటా.. మిర్చి ధరలు గతానికి భిన్నంగా పతనం కావడంతో ప్రభుత్వానికి ఇవి రెండు సవాళ్లను విసురుతున్నాయి. రైతుల నుంచి ఎదురవుతున్న డిమాండ్లు, నిరసనలు, దీనికి ప్రతిపక్ష పార్టీల విమర్శలు.. కూటమి ప్రభుత్వానికి కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. మిర్చి రైతుల సమస్యలు పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమస్యపై విపక్షం రోడ్డెక్కింది. ఇంతలోనే.. టమాటా రూపంలో మరో సమస్య.. కూటమికి ఎదురైంది. తాజాగా మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## విద్యుత్ షాక్!

విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులకు కత్తెర వేసే టైమ్ ఆఫ్ డే టారిఫ్ విధానాన్ని చిరు వ్యాపారులకు సైతం అమలు చేస్తామని ప్రకటించడం దారుణం. తప్పనిసరిగా విద్యుత్‌ను వినియోగించాల్సిన సమయాల్లో చార్జీల మోత మోగిస్తారు. డిమాండ్‌ను బట్టి చార్జీలు విధించే ఈ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) అనుమతి ఇవ్వడం విచారకరం. విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను, రాయితీలను ఇస్తామని తాజాగా బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొన్న విషయం అందరికీ తెలుసు. సంస్కరణల బాటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరుగులు తీస్తున్న నేపథ్యంలో ఈ టిఒడి చార్జీల విధానం గృహ వినియోగదారుల తలుపు తట్టడానికి ఎక్కువ సమయం పట్టకపోవచ్చు. ఇది శాంపిల్ మాత్రమే! వినియోగదారులు ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగించారని తెలుసుకోవాలంటే స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు తప్పనిసరి కానున్నాయి. రాష్ట్రంలో వాటిని అమర్చే కాంట్రాక్ట్‌ను దక్కించుకున్న అదాని కంపెనీ 59,21,344 మీటర్లను బిగించనుంది. అదాని స్మార్ట్ మీటర్ల కోసమే టైం ఆఫ్ డే టారీఫ్ విధానాన్ని అమలు చేస్తున్నారని విద్యుత్ నిపుణులు పేర్కొంటున్న విషయం సత్య దూరం కాదు. టిఒడి విధానాన్ని అనుమతించొద్దని ఇఆర్‌సి నిర్వహించిన బహిరంగ విచారణలో సిపిఎంతో పాటు ప్రజాసంఘాలు, పరిశ్రమలు కూడా డిమాండ్ చేశాయి. విద్యుత్ చార్జీలు పెంచబోవడం లేదని, గతంలో ఉన్న చార్జీలో ఎలాంటి మార్పు లేదని ఎపిఇఆర్‌సి ఇన్‌చార్జి చైర్మన్ ఠాగూర్ రామ్ సింగ్ చెప్పడం అర్ధ సత్యమే! ఇది ఆయనకు పాడి కాదు. మూడు డిస్కములు ఏఆర్‌ఆర్ (రాబడి అవసరాలు)లలో ఇఆర్‌సి అనుమతించిన మేరకు ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాసం 12,632.40 కోట్ల రూపాయలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కొత్త ఇంటి నిర్మాణం చేసుకునే వినియోగదారులకు డొమెస్టిక్ టారిఫ్ అమలు చేయడం వారికి ఊరటే! డెవలప్‌మెంట్ చార్జీలో 50 శాతం మాత్రమే చెల్లించి గృహ వినియోగదారులు అదనపు లోడు క్రమబద్ధీకరణ పథకాన్ని ప్రకటించడం సానుకూల చర్యే కానీ పెద్ద మొత్తంలో వినియోగదార్ల నుండి అదనపు డిపాజిట్లు వసూలు చేస్తారు. ఈ కష్ట కాలంలో అది ప్రజలకు ఇబ్బందే!

ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడం, రిలయన్స్, క్రోమా, డి-మార్ట్ తదితర భారీ మాల్స్‌తో ఇప్పటికే చిల్లర వ్యాపారం తీవ్రంగా దెబ్బతిన్నది. ఇప్పుడు టిఒడి పేరిట సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు యూనిట్‌కు 50 పైసల నుండి రూపాయి వరకు అదనపు చార్జీ విధించడం దారుణం. ఆ భారం చిల్లర దుకాణాల కొనుగోలుదార్లపైనే పడుతుంది. కోవిడ్ అనంతరం వ్యాపారాలు పుంజుకోక, మరోవైపు ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న చిరువ్యాపారుల సంక్షేమానికి ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టడం మాని ఇలా కరెంటు చార్జీలు పెంచడం తగదు. మోసపూరిత కండిషన్లు పెట్టి విద్యుత్ వినియోగదార్లకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు అంటగట్టే కుట్ర ఇది. కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొచ్చిన ఆర్‌డిఎస్‌ఎస్ షరతులను టిడిపి కూటమి ప్రభుత్వం ఈ విధంగా అమలుకు పూనుకోవడం క్షంతవ్యం కాదు. మోడీ ప్రభుత్వ షరతుల అమలు, మరోవైపున అదానివంటి కార్పొరేట్లకు స్మార్ట్ మీటర్ల ద్వారా లబ్ధి చేకూర్చడమే రాష్ట్ర ప్రభుత్వ విధానంగా ఉంది. గత వైసిపి ప్రభుత్వం బాటలోనే కూటమి కూడా పయనించడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. అధికారం చేపట్టిన ఈ తొమ్మిది మాసాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల విద్యుత్ భారాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం విధించింది. ఇప్పుడు టిఒడి పేరిట విద్యుత్ చార్జీల పెంపును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం అవశ్యం. ఆదాయాలు తరిగి, నిత్య జీవితావసరాల ధరలు పెరగడంతో ఇక్కట్ల పాలవుతున్న ప్రజలపై దొంగదెబ్బ తీసే ఇటువంటి చర్యలను జనం వ్యతిరేకించడం, నిరసనలు తెలపడం సహజం. ఆ పరిస్థితిని నివారించడం సర్కారు చేతుల్లోనే వుంది. విజ్ఞతతో వ్యవహరించాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## కశ్యప్ పటేల్

అధ్యక్షుడు ట్రంప్ అధికారిక సంతకం చేశారు. ఎఫ్‌బిఐను పారదర్శకత, బాధ్యత, న్యాయానికి మారుపేరుగా పునర్నిర్మిస్తామని కశ్యప్ ఎక్స్‌లో పోస్టు చేశారు. గుజరాత్‌కు చెందిన తల్లిదండ్రు లకు 1980లో న్యూయార్క్‌లో కశ్యప్ జన్మిం చారు.

## దారితీయకూడదు

అంతరిక్షం, డ్రోన్లు, గ్రీన్ హైడ్రోజన్ వంటి అంశాల్లో భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావం కచ్చితంగా ఉంటుందని అన్నారు. ఏ కోణంలో చూసినా ప్రపంచ రాజకీయ పరిస్థితి సంక్లిష్టంగానే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సంఘర్షణ పరిస్థితులు, ఆర్థిక ఒత్తిళ్లు, ఆహార భద్రత, కొవిడ్ మహమ్మారి సవాళ్లు, వాతావరణ ఆందోళనలను ప్రపంచ దేశాలన్నీ ఎదుర్కొంటున్నాయన్నారు. జి-20 మన ఆసక్తులు, సంస్కృతులు, దృక్పథాల వైవిధ్యాన్ని సంగ్రహిస్తుందన్నారు. ఈ సమస్యలను ఎదుర్కోవడంలో, ప్రపంచ దేశాల ఎజెండాను ముందుకు తీసుకువెళ్లడంలో జి-20 కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ సమాఖ్యను కాపాడుకోవడం ప్రపంచ దేశాల తక్షణ కర్తవ్యమని అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు వివాదాలుగా మారి విచ్ఛిన్నానికి దారితీయకూడదని మంత్రి కోరారు.

## గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు

అభ్యర్థుల నిమిత్తం కాకినాడ జిల్లాలో 12 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాముఖ్యంగా పరీక్షా కేంద్రాలు ఉన్న ఆయా మండలాల పరిధిలో ఎటువంటి ఆందోళనలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 22వ తేది శనివారం సాయంత్రం నుంచి 23వ తేదీ ఆదివారం సాయంత్రం వరకు 144 సెక్షన్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కఠినంగా బందోబస్తు నిర్వహించాలన్నారు. ఈ పరీక్ష నిమిత్తం నియమించిన 12 మంది లైజనింగ్, చీఫ్ సూపరింటెండెంట్ అధికారులు, అధికారులతో సమన్వయం చేసుకొని పరీక్షలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. నిర్దేశించిన సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను ఎవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

**56 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు :** మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు 44, 531 మంది విద్యార్థుల నిమిత్తం జిల్లాలో 56 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్ష పత్రాలు జిల్లాకు వచ్చిన దగ్గర నుంచి పరీక్షా కేంద్రాలకు తరలించే వరకు అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ఎక్కడా ప్రశ్నాపత్రాల లీక్ కాకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎన్. వెంకటరావు, ఇంటర్మీడియట్ పరీక్షల ప్రత్యేక అధికారి కె.అప్పలరాజు, డీఐఈవో జీజీకె.నూకరాజు ఇతర అధికారు, తదితరులు పాల్గొన్నారు.

## తేల్చకపోతే ముంచేస్తారు..!

సర్కారు తమ సమస్యలను పరిష్కరిస్తుందని ఎంతో ఆశతో ఎదురు చూసిన రైతులు, స్థలాల యజమానులకు నిరాశే ఎదురవుతోంది. సమస్యలను సరిదిద్దాల్సిన రెవెన్యూ అధికారులే వాటికి కారణమవుతున్నారు. అధికారుల అవినీతి, అలసత్వంతో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంది. సర్కారు మేల్కోకపోతే నష్టం తప్పదని రెవెన్యూ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సర్కారు, రెవెన్యూ తలోదారి :** రెవెన్యూకు సంబంధించి ఎన్నో ఏళ్లుగా వివాదాలు ఉండగా, జగన్ సర్కారు చేపట్టిన రీ సర్వే తర్వాతే ఏకంగా లక్షల సంఖ్యలో పెరిగిపోయాయి. నివాస స్థలాలను, రైతుల భూములను నిషేధ జాబితా 22 (ఏ)లో చేర్చడం.. పట్టా భూములను వెబ్‌ల్యాండ్‌ల్లో మాయంచేయడం.. ఎన్నో ఏళ్ల నుంచి రైతులకు ఉన్న భూములను ప్రభుత్వ ఆస్తులుగా చూపడం.. వ్యక్తుల పేరు మీద ఇష్టానుసారం భూరికార్డులు మార్చడం... ఇలా ఎన్నోతప్పులు జరిగాయి. కూటమి సర్కారు ఏర్పడిన తర్వాత పేదలు, సామాన్య రైతుల భూవివాదాలను పరిష్కరించి మేలు చేద్దామని కృతనిశ్చయంతో ఉంది. కానీ సర్కారుది ఓ దారి అయితే రెవెన్యూశాఖది మరోదారి అన్నట్టుగా పరిస్థితి ఉంది. ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా సర్కారు ముందుకు సాగుతుంటే... వాటిని అడ్డంపెట్టుకొని మరిన్ని అక్రమాలకు తెరలేపుదామన్నట్టుగా కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీంతో భూవివాదాల పరిష్కారం కాగితాలకే పరిమితమవుతోంది. రీ సర్వేకు ముందు, తర్వాత, కూటమి సర్కారు వచ్చాక కూడా అధికారుల తీరు మారడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జగన్ హయాంలో రెవెన్యూలో పెంచిపోషించిన అవినీతి, అక్రమాలు ఇంకా కొనసాగుతున్నాయి. రీసర్వే జరిగిన గ్రామాల్లో సభలు, రెవెన్యూ సదస్సులతో పాటు ప్రభుత్వానికి రెవెన్యూకు సంబంధించి 3.80 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 80 శాతం సమస్యలు పరిష్కరించిన ట్లుగా రెవెన్యూ శాఖ లెక్కలు చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. జిల్లాల పర్యటనలో రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియాకు ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సమస్యలను పరిష్కరించామని, ఆడిట్ చేశామని సర్కారు అంటోంది. నిజమే అయితే అవే సమస్యలు మళ్లీ ఎందుకు వస్తున్నాయి? అంటే... రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధిగా, నిజాయితీగా భూ వివాదాలను పరిష్కరించకపోవడమే కారణం. అధికారులు మాటలు చెబుతున్నారు తప్ప ఆచరణలో పరిష్కారం చూపడం లేద ని కూటమి పార్టీల నేతలే అంటున్నారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో ప్రభుత్వం సభలు, రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. భూ రికార్డుల పున:పరిశీలన చేయించింది. అయినా తప్పులు ఉన్నాయంటే లోపం రెవెన్యూ శాఖలోనే ఉందని నిపుణులు చెబుతున్నారు. శాఖలో తగినంత సిబ్బంది అంటే... రెగ్యులర్ తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, సర్వేయర్‌లు లేకపోగా.. ఉన్నవారిలో కూడా కొందరు సమస్యల పరిష్కారాన్ని ఆదాయవనరుగా మార్చుకుంటున్నారు.

**తప్పు చేసినా చర్యలు ఉండవా? :** రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఎలా ఉందో చెప్పడానికి తాజాగా విశాఖ కేంద్రంగా వెలుగుచూసిన ఉదంతమే నిదర్శనం. రెవెన్యూశాఖ పరువు మరింత తీసేలా.. ఓ రిటైర్డ్ తహశీల్దార్ పేరిట ఏకంగా 460 ఎకరాల భూమిని రాయడం సంచలనం సృష్టిస్తోంది. రీసర్వే తర్వాతా అదే తప్పు కొనసాగించారు. సాధారణంగా 60ఎకరాలకు మించి ఏ వక్తి పేరిటా భూమి ఉండటానికి వీల్లేదు. అలాంటి ది ఒక్కరిపై 460 ఎకరాలు నమోదు చేయడం, అధికారులు గుడ్డిగా వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో పొందుపరచడం రెవెన్యూ పనితీరుకు మచ్చుతునక. తహశీల్దార్‌గా పనిచేసి రిటైర్డయిన వ్యక్తి పేరిట పెద్దఎత్తున భూమిని రికార్డు చేయడం రెవెన్యూకే చెల్లింది. అధికారులు తలుచుకుంటే ఎవరి పేరు మీద ఎంత భూమిని అయినా నమోదు చేస్తారని నిరూపించారు. ఈ తప్పు బయటపడ్డా సర్కారు ఏ చర్య తీసుకోలేదు. దీంతో అధికారులు దర్జాగా తమ తప్పును సమర్థించుకుంటున్నారు. సాంకేతిక పొరపాటే తప్ప ఎలాంటి దురుద్దేశం లేదని చెబుతున్నారు. శిక్షలు ఉండవు కాబట్టి ఏమైనా చెప్పగలరు. భవిష్యత్తులో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల పేరిట రాసినా ఏ చర్యా ఉండదన్నమాట. శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో పురుషోత్తంనగర్ కాలనీ ఉంది. ఇందులో శ్రీరామకృష్ణ ప్రభుత్వ ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సొసైటీ 1976 నుంచే పని చేస్తోంది. అక్కడ స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నవారు ప్రభుత్వానికి రూపాయి బాకీలేరు. ఎన్‌ఓసీలు కూడా పొందారు. ఇప్పుడు ఈ సొసైటీ పరిధిలో నివాస సముదాయాలున్న 55 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు రాళ్లగుట్టగా చూపిస్తూ నిషేధ జాబితాలో చేర్చారు. ఇదెక్కడి అరాచకం? అని రెవెన్యూ నిపుణులు, ప్రజలు, కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్కడ ఇల్లు అమ్మడం, కొనడం అసాధ్యంగా మారింది. ఈ ఘోరమైన తప్పిదానికి బాధ్యులెవరు? ఆ భూమిని నిషేధ జాబితా నుంచి తొలగించాలని కాలనీవాసులు రె వెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు.

## వ్యవహారం కాదు

అంశం వ్యక్తిగతమని, తాను చర్చించనని ప్రధాని మోడీ పేర్కొన్నారని అన్నారు. ఆయన నిజంగా భారత ప్రధాని అయితే అదానీ అంశంపై విచారణ జరిపాలని, అవసరమైతే విచారణ కోసం అదానీని పంపుతామని అమెరికా అధ్యక్షులు ట్రంప్‌ని కోరేవారని అన్నారు. అమెరికాలో అదానీపై అవినీతి, మోసం కేసు విచారణలో ఉందని అన్నారు.

## మద్దతు ధర

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు. అమరావతి నుంచి వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మిర్చి రైతుల సమస్యలపై చర్చించారు. సమావేశం అనంతరం రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. మిర్చి రైతులకు సంబంధించి సిఎం చంద్రబాబు విజ్ఞప్తులపై చర్చ జరిగిందన్నారు. మిర్చి సేకరణ వెంటనే ప్రారంభించాలని అడిగామని, సేకరణను వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి డిఫరెన్స్ ఆఫ్ ప్రైస్ చెల్లించడానికి ఉన్న మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐసి) 25 శాతాన్ని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఆమోదం తీసుకుని 75 శాతం వరకు పొడిగి స్తామని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు.

## దీదీ మీదకు పవనాస్త్రం ?

చూస్తే బీజేపీకి ఎన్డీయే మిత్రులు అన్ని విధాలుగా ఎన్నికల వేళ అంది వస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దూసుకునిపోయారు. ఫలితంగా గతంలో ఎన్నడూ గెలవని సీట్లలో బీజేపీ విజయ దుందుభి మోగించింది దాంతో పవన్ క్రేజ్ కి బీజేపీ పెద్దలు తెగ మోజు పెంచుకున్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు తెలుగు వారు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో ప్రచారం చేసి పెట్టారు. బాబు సభలకు జనాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అంతే కాదు చంద్రబాబు ప్రచారం చేసిన చోటల్లా బీజేపీ అభ్యర్ధులు భారీ మెజారిటీలతో నెగ్గారు ఆ విధంగా బాబుకు ఎన్డీయేలో మరింత ప్రాధాన్యత పెరిగింది. ఇపుడు చూస్తే పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ఉన్నాయి. 2026 మేలో జరిగే ఈ ఎన్నికలు బీజేపీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి. ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని బీజేపీ పట్టు మీద ఉంది. దానితో జనసేన అధినేత పవన్ ని బెంగాల్ ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున ఉపయోగించుకుంటారు అన్న చర్చ నడుస్తోంది. దానికి కారణం ఏంటి అంటే తాజాగా పవన్ కళ్యాణ్ మహా కుంభ మేళాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మమతా బెనర్జీ మీద పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహా కుంభ మేళాను మృత్యు కుంభ్ గా ఆమె పేర్కొనడం పట్ల పవన్ తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు.

## మహిళల ఫోన్లు రికార్డు చేస్తారా?

క్రిష్ణా జిల్లాలో రాజకీయం వేడెక్కుతోంది. ఇప్పటికే ఆ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్టు చేశారు. అదే సమయంలో మాజీ మంత్రి పేర్ని నానిపై బియ్యం అక్రమ తరలింపు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నానితో పాటు ఆయన భార్య కూడా నిందితులుగా పేర్కొనగా, పేర్ని భార్యకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో పేర్ని ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణ కొనసాగుతున్నందున, తీర్పు వచ్చేవరకు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దంటూ కోర్టు పోలీసులకు సూచించింది. ఈ కేసు ఎఫెక్టో ఏమో గానీ కొంతకాలంగా పేర్ని రాజకీయంగా సైలెంట్ అయ్యారు. ఎప్పుడు ప్రతిపక్షం తరపున మాటల టపాసులు పేల్చే పేర్ని మౌనం దాల్చడం అనేక చర్చలకు దారితీసింది. ఇక వంశీ అరెస్టు తర్వాత అధినేత జగన్ తో కలిసి జైలుకు వచ్చిన ఆయనకు ఆ రోజు ములాఖత్ అయ్యే అవకాశం రాలేదు.

## రైతులతో నేడు కేంద్రం చర్చలు

14న చండీగఢ్‌లో ఎస్‌కెఎం (నాన్-పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) నాయకులతో జరిగిన మునుపటి సమావేశానికి కొనసాగింపుగా ఉంది' అని లేఖలో పేర్కొన్నారు. 'రైతు సంఘాల డిమాండ్లకు సంబంధించి ఫిబ్రవరి 22న చండీగఢ్‌లోని మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో కేంద్ర ప్రభుత్వం, పంజాబ్ ప్రభుత్వ మంత్రులతో సమావేశం నిర్వహించబడింది. సమావేశానికి మిమ్మల్ని (రైతు నేతలు) సాదరంగా ఆహ్వానిస్తున్నాం' అని లేఖలో పేర్కొన్నారు. శంభు, ఖనౌరి సరిహద్దు పాయింట్ల వద్ద ఆందోళనకు నాయకత్వం వహించిన రెండు వేదికల రైతు ప్రతినిధులతో ఈ నెల 14న జరిగిన సమావేశానికి కొనసాగింపుగా చండీగఢ్‌లో శనివారం చర్చలు జరుగుతాయని, దీనిలో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర బృందానికి నాయకత్వం వహిస్తారని, తాను కూడా పాల్గొంటానని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

## ఆగండి.. తొందరెందుకు?

ఇటీవల నారా లోకేష్‌ను కలుసుకుని మరీ చెప్పారు. కానీ, ఆగండి.. ఇప్పుడే తొందరొద్దు! అని చిన్నబాబు ఆయనకు సూచించి.. భోజనం పెట్టి మరీ పంపేశారు. ఈయన ఒక్కరే కాదు.. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి మరో ఇద్దరు కూడా వచ్చారు. సో.. దాదాపు మదన పల్లె కేసులో పెద్దిరెడ్డి పాత్ర కానీ, ఆయన అనుచరుల పాత్రకానీ.. ఏమీ తేలలేదనితెలిసింది. ఇక, పెద్దిరెడ్డి అటవీ భూములు ఆక్రమించి ఇల్లు కట్టుకున్నారని.. రైతులు బెదిరించి.. పొలాలు గుంజుకున్నారన్న వార్త లు కూడా ఓ ప్రధాన మీడియాలో వచ్చాయి. ఒకరకంగా.. చెప్పాలంటే.. పెద్దిరెడ్డిని ప్రభుత్వం టార్గెట్ చేస్తే.. ఆయన కుమారుడు.. టీడీపీకి అనుకూలంగా ఉన్న మీడియాను టార్గెట్ చేసుకుంటున్నారు. దీంతో ఓ పట్టాన ఈ కేసులు తేలడం లేదు.

## బాబు.. తగ్గేదేలే

పెట్టుకున్నా ప్రజల కోసం పని చేస్తానని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో తనపై చేసిన వ్యాఖ్యలను ఖండించిన మాజీ సీఎం జగన్.. తాను రైతు పక్షపాతినని ప్రకటించుకున్నారు. ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి వెళ్లిన ముఖ్యమంత్రి మిర్చి రైతుల కోసమే వెళ్లినట్టుగా యథావిధిగా కలరింగ్ ఇస్తున్నారని ఎక్స్ లో జగన్ విమర్శించారు. %కాశ్రీంశీ =ఘుస% - భారత్ - పాక్... ఆదివారం మ్యాచ్ కు ముందు తెరపైకి ఆస్తకికర విషయం! మిర్చి ధరల పతనంపై ప్రతిపక్షం వర్సెస్ అధికార పక్షం మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. మిర్చి రైతుల పరామర్శకు వెళ్లిన తనకు పోలీసు భద్రత కల్పించలేదని మాజీ సీఎం జగన్ ఆరోపించిన విషయం తెలిసిందే. మరోవైపు మిర్చి రైతుకు మద్దతు ధర ప్రకటించాలని, రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఢిల్లీ వెళ్లారు. అయితే ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి వెళ్లిన చంద్రబాబుపై మాజీ సీఎం జగన్ ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. మిర్చి రైతులను మోసం చేసి, ఏ సంబంధం లేని కేంద్రానికి లేఖరాయడం ఏంటి? అంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ఎప్పుడూ, ఏ రాష్ట్రంలోనూ, ఎక్కడా మిర్చిని కొనుగోలు చేయలేదని గుర్తు చేశారు. మీరు బాధ్యతను వేరేవాళ్లమీద నెట్టడం ఏంటి? మీరు చేయాల్సిన పనులు చేయకుండా కుంటిసాకులు వెతుక్కోవడం ఏంటి? ఈ రకంగా రైతులను మోసం చేస్తున్నారని సీఎం చంద్రబాబును నిలదీశారు జగన్. మరోవైపు చంద్రబాబు ఢిల్లీ వెళ్లి తనపై కేసులు గురించి మాట్లాడిన విషయాన్ని జగన్ ఎక్స్ లో ప్రస్తావించారు. "మీ కేసులకు భయపడి ప్రజా పోరాటాలు ఆపేదిలేదు. నేను రైతు పక్షపాతిని, ప్రజల పక్షపాతిని. మీరు ఎన్నికేసులు పెట్టినా రైతులకోసం, ప్రజలకోసం నిలబడతాను." అంటూ స్పష్టం చేశారు. ఇప్పటికైనా మిర్చి రైతుల్ని ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని, సంక్షోభం నుంచి రైతులు బయటపడేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మొత్తానికి మిర్చి ఘాటు అధికార, విపక్షాలను బాగానే తాకినట్లుందని ఈ ట్వీట్ వార్ తో స్పష్టమైందని అంటున్నారు.

## స్పందించిన భారత్

(కెఎంఎం) నాయకులతో జరిగిన మునుపటి సమావేశానికి కొనసాగింపుగా ఉంది' అని లేఖలో పేర్కొన్నారు. 'రైతు సంఘాల డిమాండ్లకు సంబంధించి ఫిబ్రవరి 22న చండీగఢ్‌లోని మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో కేంద్ర ప్రభుత్వం, పంజాబ్ ప్రభుత్వ మంత్రులతో సమావేశం నిర్వహించబడింది. సమావేశానికి మిమ్మల్ని (రైతు నేతలు) సాదరంగా ఆహ్వానిస్తున్నాం' అని లేఖలో పేర్కొన్నారు. శంభు, ఖనౌరి సరిహద్దు పాయింట్ల వద్ద ఆందోళనకు నాయకత్వం వహించిన రెండు వేదికల రైతు ప్రతినిధులతో ఈ నెల 14న జరిగిన సమావేశానికి కొనసాగింపుగా చండీగఢ్‌లో శనివారం చర్చలు జరుగుతాయని, దీనిలో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర బృందానికి నాయకత్వం వహిస్తారని, తాను కూడా పాల్గొంటానని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. రైతు సంఘం నేత దల్లేవాల్ మాత్రం ఎంఎస్‌పి పంజాబ్‌కు మాత్రమే కాదని, దేశం మొత్తం రైతులకు కావాలని అన్నారు. ఈ నెలలో కేంద్ర మంత్రులు, నిరసన తెలుపుతున్న రైతుల మధ్య నాలుగు రౌండ్ల సమావేశాలు జరిగినా, చర్చలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

పండించిన పంటలకు చట్టపరమైన హామీతో పాటు, రైతుల రుణమాఫీ, రైతులు, వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, విద్యుత్ ఛార్జీల పెంపుదల ఉండకూడదని, పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని, 2021 లఖింపూర్ ఖేరీ హింస బాధితులకు 'న్యాయం' చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 2013 భూసేకరణ చట్టాన్ని పునరుద్ధరించడం, రైతు ఉద్యమంలో మరణించిన రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఢిల్లీ రిమోట్ కంట్రోల్‌ను అంగీకరించం

ఇచ్చింది.దేశ సమాఖ్య మూలాలను దెబ్బతీస్తూ ఉన్నత విద్యలో రాష్ట్రాల హక్కులను హరించేలా కేంద్రం నిబంధనలు తీసుకొస్తున్న నేపథ్యంలో జాతీయ సదస్సు ప్రాధాన్యతను సంతరించుకున్నదని సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చెప్పారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఏర్పాటు, నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను ఈ సదస్సు పునరుద్ఘాటిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కేరళ ఉన్నత విద్యా మంత్రి డాక్టర్ ఆర్.బిందు, ఆర్థిక మంత్రి ఎన్.బాలగోపాల్, కేరళ ప్రతిపక్ష నేత విడి సతీశన్ (కాంగ్రెస్), తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ఉన్నత విద్యా మంత్రులు డాక్టర్ ఎంసి సుధాకర్, డాక్టర్ గోవి చెజియన్ తదితరులు హాజరయ్యారు. యుజిసి నిబంధనల ను కేరళలోని అధికార ఎల్‌డిఎఫ్‌తోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా వ్యతిరేకిస్తోంది.కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ జనవరి 6వ తేదీన ముసాయిదా నిబంధనలను ప్రవేశపెట్టారు. వీటిని ఉపసంహరించుకోవాలని కోరుతూ జనవరి 21న కేరళ శాస నసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. నిబంధనల ప్రభావంపై పత్రాన్ని రూపొందించేందుకు ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇచ్చిన నివేదికను కూడా సదస్సులో విడుదల చేశారు.

నిబంధనలు అమలు చేస్తే రాష్ట్ర చట్టాల కింద ఏర్పాటైన ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి ప్రమేయం లేకుండా పోతుందని విజయన్ తెలిపారు. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలకు ఉన్న చట్టబద్ధమైన హక్కులను ఇవి హరిస్తాయని చెప్పారు. 'ప్యానల్ నుండి ఛాన్సలర్ ఎవరో ఒకరిని ఎంపిక చేస్తే అది కచ్చితంగా అధికారంలో ఉన్న వారి ఆదేశాల మేరకే జరుగుతుంది. పాలకులే గవర్నర్లను నియమిస్తారు. దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ గవర్నర్లే యూనివర్సిటీల ఛాన్సలర్లుగా ఉన్నారు' అని అన్నారు. బోధించాల్సిన సబ్జెక్టులో డిగ్రీ లేకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియమించడం ఉన్నత విద్యా రంగానికి హానిక రమని చెప్పారు. ముసాయిదా నిబంధనలను ఉల్లంఘిస్తే చేపట్టబోయే చర్యలు తీవ్రంగా, అతిగా, అప్రజాస్వామికంగా ఉన్నాయని అంటూ వీటిని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు.

**తదుపరి సదస్సు హైదరాబాద్‌లో : భట్టి**

ఉన్నత విద్యను కేంద్రీకృతం చేయడం వల్ల రాష్ట్రాలు తమ సొంత విశ్వవిద్యాలయాల్లోనే ప్రేక్షకులుగా మిగిలిపోతాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. 'విద్యను ఢిల్లీ నుండి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేం. కేంద్రానికి సహకార ఫెడరలిజంపై విశ్వాసం ఉంటే ఆ సహకారానికి సంప్రదింపులు అవసరం. మేము నిధులు అడగడం లేదు. కేవలం మా హక్కులనే నొక్కి చెబుతున్నాం' అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తదుపరి సదస్సును హైదరాబాదులో నిర్వహిస్తుందని భట్టి ప్రకటించారు.

**పట్నాయక్ కమిటీ ఏం చెప్పిందంటే :** ముసాయిదా నిబంధనల్లో తీవ్రమైన రాజ్యాంగ అంశాలు ఉన్నాయని, అవి రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తున్నాయని ప్రభాత్ పట్నాయక్ కమిటీ తన నివేదికలో తెలియజేసింది. ఈ కమిటీలో కేరళ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ రాజన్ గురుక్కల్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్‌వీ వర్ఘీస్ తదితరులు సభ్యులు. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ యూనివర్సిటీల ఏర్పాటు, పర్యవేక్షణలో రాష్ట్రాలకు అధికారం ఉన్నదని నివేదిక తెలిపింది. యూనివర్సిటీలను సంప్రదించి ఉన్నత విద్యలో సమన్వయం, ప్రమాణాల రూపకల్పనకే యుజిసి పాత్రను పరిమితం చేసిందని వివరించింది. 'ప్రభుత్వ వర్సిటీలకు 80 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే సమకూరుస్తాయి. అలాంటి రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయాన్ని ముసాయిదా నిబంధనలు తప్పించడమే కాకుండా వర్సిటీలు ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేయకుండా అడ్డుకుంటాయి' అని తెలిపింది.

## మిర్చి మంట - టమాటా తంటా..

టమాటా ధరలు భారీగా పతనమయ్యాయి. టమాటా ఎక్కువగా పండించే మదనపల్లె మార్కెట్‌లో కిలో రూ.2కు పడిపోయింది. వాస్తవానికి ఇలా పడిపోవడం కామనే అయినా.. అది సహజంగా సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో కనిపిస్తుంది. కానీ, ఈ ఏడాది.. ఇప్పుడే ప్రారంభం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వీరి వ్యవహారం సెంటిమెంటుతో కూడుకున్నది కావడంతో సీఎం తర్జన భర్జన పడుతున్నారు. మిర్చి విషయానికి వస్తే.. ఈ ఏడాది కూడా భారీగానే పంటలు పండాయి. అయితే.. మిర్చికి కేంద్రం నుంచి ఎలాంటి మద్దతు ధరలేదు. కేవలం రాష్ట్రాలే మద్దతు ప్రకటిస్తాయి. ఇలా చూసుకున్నా.. రాష్ట్రంలో మద్దతు ధర క్వింటాకు 7000గా ఉంది. కానీ, ఇలా అమ్మితే.. కనీసం విత్తనం ఖర్చు కూడా రైతుకు రాదనే వాదన ఉంది. దీంతో మార్కెట్ ధరలపై రైతులు ఎక్కువగా ఆధారపడతారు. అయితే.. ఈ సారి మార్కెట్ ధరలకే.. 7000లకు మించడం లేదు. దీంతో రైతులు అటు అమ్మలేక, నిల్వ చేసుకునే అవకాశం లేక తిప్పలు పడుతున్నారు. ఇదిలా వుంటే.. తాజాగా టమాటా ఒక్కసారిగా ధర పడిపోయింది. నిన్న మొన్నటి వరకు మదనపల్లె మార్కె ట్‌లో రూ.10గా ఉన్న కిలో టమాటా.. ఇప్పుడు రూ.2కు పడిపోయింది. ఒక్కసారిగా దిగుబడి మార్కెట్‌కు పోటెత్తడం.. మార్కెటింగ్ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోకపోవడంతోనే ఈ సమస్య తలెత్తింది. దీంతో రైతులు.. దిగాలు పడ్డారు. రాష్ట్రంలో మిర్చి, టమాటా సమస్యల పరిష్కారం కోసం.. నలుగురు మంత్రులతో కూడిన కమిటీని వేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించినట్టు తెలిసింది.



## విద్యా బాల మందిర్‌లో కవలలు దినోత్సవం

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో కవలలు. రామోజు జయమణి విమల,జయమణి ముద్ర (7వ తరగతి) గ్రంధి ఆదిత్య సత్య సాయిరామ్, లక్ష్మి ప్రసన్న (5వ తరగతి) కుడిపూడి శ్రావ్య కుడిపూడి శైలు (1వ తరగతి) చదువుతున్నారు. వీరిని కరస్పాండెంట్ రామోజు అనురాధ ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



రావులపాలెంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెం గ్రామం ఇందిరా కాలనీలో ఈరోజు జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, వడ్లమూడి రామా రావు, కోట వెంకటేశ్వరరావు, పడాల బుల్లి కొండారెడ్డి, సిద్దిరెడ్డి శ్రీను మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కవలలందరికీ హ్యాపీ ట్విన్స్ డే శుభాకాంక్షలు

**- నేడు కవలల దినోత్సవం**





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఒకే కాన్పులో ఇద్దరూ లేదా ఆపైన పుట్టిన పిల్లలను కవల పిల్లలు అంటారు కవల పిల్లలను చూడ గానే చాలా ఆనందంగా అనిపిస్తుంది ఒకే రూపంతో ఇద్దరూ అపురూపంగా కనిపిస్తుంటారు ఇక వీరి మాట రూపు ఆవ భావాలు మనోభావాలు కూడా ఒకే విధంగా ఉంటాయి ఒకే కాన్పులో ఇద్దరూ లేదా అంతకంటే ఎక్కువ మంది జన్మిస్తే వారిని కవలలు అంటారు చాలా మంది ఇద్దరికి జన్మనిస్తారు కానీ అరుదుగా ఇద్దరో ముగ్గురో మాత్రం ముగ్గురు లేదా నలుగురికి జన్మనిచ్చిన సంఘటనలు ఉన్నాయి ఫిబ్రవరి 22ను జాతీయ కవలల దినోత్సవంగా జరుపుకుంటారు దానిని పురస్కరించుకుని కొత్తపేటకు చెందిన గుబ్బల మూర్తి ఝాన్సీ దంపతులకు వర్షిని వర్ధిని కవలలుగా జన్మించారు కవలల దినోత్సవాన్ని వారు ప్రత్యేకంగా భావించి ఆనందంగా జరుపుకుంటున్నామన్నారు. వర్షిని వర్ధిని ఒకే రూపంలో ఉండటమే కాదు ఒకే రకమైన హావభావాలను కలిగి ఉంటున్నారాన్నారు ఇద్దరికీ ఒకేసారి ఆకలి అనారోగ్యం వస్తుంటాయని తల్లిదండ్రులు తెలిపారు ఒకరికి జ్వరం వచ్చినచో మరొకరికి కూడా ఆ వెంటనే జ్వరం వస్తుందన్నారు చదువులలోనూ రాణించి వారి ప్రతిభ కనబరుస్తూ వస్తున్నారు పదవ తరగతి పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ప్రస్తుతం షిరిడి సాయి విద్యాలయం ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించి భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కాగలరని ఆశిస్తూ కవలలందరికీ హ్యాపీ ట్విన్స్ డే శుభాకాంక్షలు.

## కొబ్బరి తోటల్లో అంతర పంటలలో కోకో సాగు లాభదాయకం

**- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కొబ్బరి తోటల్లో అంతర పంటలలో కోకో సాగు లాభదాయకమని అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉందని ఆ దిశగా సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు కోకో సాగు విలువ ఆధారిత ఉత్పత్తులపై రైతులకు అవగాహన సదస్సును ఉద్యాన శాస్త్రవేత్తలతో నిర్వహించి పంట సాగు యాజమాన్య పద్ధతులు దిగుబడులపై అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోకో కొబ్బరి తోటలో అంతర పంటగా 50 శాతం పాక్షిక నీడలో పెరుగుతుందని దీనికి అంతర్జాతీయ మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉందన్నారు. ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా కాఫీ, టీ తరువాత ఎక్కువగా వినియోగించడం జరుగుతోందన్నారు. కొబ్బరి తోటల్లో కోకోను విరివిగా చాక్లెట్లు, పానీయాలలో మందులు, సౌందర్య సాధనాల తయారీలో పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారన్నారు. రానున్న ఏడాది సీజన్లో 1000 ఎకరాలు రెండో ఏడాది 2 వేల ఎకరాల మూడో ఏడాది 3 వేల ఎకరాలు విస్తీర్ణాలలో దశలవారీగా సాగును పెంచనున్నట్లు తెలి



పారు. దక్షిణ అమెరికాలోని అమెజాన్ నదీ పరివాహక ప్రాంతంలో కోకో జన్మించి నదన్నారు. ఉద్యాన శాఖ ఎకరాకు మొదటి ఏడాది మొక్కలు ఉచితంగా ఇవ్వడంతో పాటు రూ.4,800/- రెండో ఏడాది రూ.1600/- నిర్వహణ ఎరువులు మూడో ఏడాది నిర్వహణ కొరకు రూ.1600/- సబ్సిడీగా అందిస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా లక్ష ఎకరాలలో కొబ్బరి సాగు ఉందని దీనిలో దశల వారీగా కోకో సాగును విస్తరించడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2,400 ఎకరాల విస్తీర్ణంలో కోకో సాగు ఉందని దశల వారీగా తొలుతగా 10 వేలకు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. ఎకరాకు 200 మొక్కలు నిర్ణయించారని, ఈ యొక్క మొక్కల నర్సరీ పెంచేందుకు అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం నందు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి, రైతులు, రైతు ఉత్పత్తుదారుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇమాంల గౌరవ వేతనం చెల్లింపు పట్ల హర్షం

**- రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్**

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రం లో మసీదుల్లో విధులు నిర్వహిస్తున్న ఇమామ్,మౌజన్ లకు గౌరవ వేతనాన్ని చెల్లించడం పట్ల తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మైనార్టీల పక్షపాతి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం అనుసారం గౌరవ వేతనాలు చెల్లించారన్నారు. ఇమామ్ లకు( రు10,000), మౌజంలకు( రు5,000) గత ప్రభుత్వం బాకీ పడిన ఆరు నెలల



గౌరవ వేతనాన్ని ఇచ్చారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. దీనికి సహకరించిన మైనార్టీ వ్యవహారాల ముఖ్య సలహాదారులు అహ్మద్ షరీఫ్‌కి, మంత్రి మహమ్మద్ ఫరూక్ కి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, సీఈఓ మహమ్మద్ అలీలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ వ్యవహారాలముఖ్య సలహాదారులు అహ్మద్ షరీఫ్, సీఈవో మొహమ్మద్ అలీను కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు.

అంధత్వ నివారణ, దృష్టి లోప నివారణకు

## ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ అంధత్వ నివారణ మరియు దృష్టి లోప నివారణ కార్యక్రమం లో భాగంగా పాఠ శాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్య క్రమం 2024- 2025 ద్వారా జిల్లాలోని వివిధ పాఠ శాలల్లో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి దృష్టి లోపాల గుర్తించిన వారికి కళ్లద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి పేర్కొన్నారు శుక్రవారం స్థానిక సూర్య నగర్ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 425 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వీరిలో దృష్టి లోపాలు గల 27 మందికి ఉచితంగా కళ్ళ అద్దాలు పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కళ్ళ అద్దాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అందత్వ నివారణ సంస్థ ద్వారా 83,942 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వీరిలో 3,300 మందికి దృష్టి లోపాలు గుర్తించడం జరిగిందని వీరందరికీ ఉచితంగా కళా అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఏ హేమలత డిఐసి మెడికల్ అధికారి డాక్టర్ పి గీతిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి విజయ కుమారి, యు పి హెచ్ వైద్యాధికారి డాక్టర్ శిరీష స్థానిక తహసిల్దార్ అశోక్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలుగా నిర్దేశించిన విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఫిబ్రవరి 26, 27న సెలవు

**- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన భవనాల్లో పనిచేస్తున్న అన్ని విద్యాసంస్థలు , ప్రభుత్వ కార్యాలయాలకు పోలింగ్ ముందు రోజు ( ఫిబ్రవరి 26), పోలింగ్ రోజు (ఫిబ్రవరి 27 )న సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్

## దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

**- 9 నెలలు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు - ఎస్సీ కేసులపై పునర్ విచారణ చేపట్టలేదు - ఎమ్మెల్సీ అభ్యర్థి ఓటమి చెంపపెట్టులా ఉండాలి**
**- మాజి మంత్రి జివి హర్షకుమార్**



**రామచంద్రపురం నియోజక వర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలో హోటల్ రేటిన్యూ నందు ఉభయ గోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న జి.వి. సుందర్ కు మద్దత్తుగా జీవి సుందర్ తండ్రి మాజీ ఎంపి జివి.హర్ష కుమార్ ఆధ్వర్యంలో తన అభిమానులు, శ్రేయోభిలాషలతో ఆత్మీయ సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా హర్ష కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును జివి సుందర్ కు వేయించాలని కోరినారు. అదేవిధంగా మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 9 నెలలు కావస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, నిరుద్యోగ భృతి, తల్లికి వందనం,రైతు భరోసా, మహిళలు ఉచిత బస్ వంటి దొంగ హామీలిచ్చిన కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సి పథకాలు పై ఒక్క స్టేట్మెంట్ ఇవ్వలేదని,ఎస్సీ కేసులపై పునర్ విచారణ చేపట్టలేదన్నారు. అయితే కేవలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని పెద్ద విషయంగా చూపిస్తున్నారని, రాష్ట్రంలో అదే సమస్య అన్నట్టు వ్యవహరిస్తున్నారని హెద్దెవా వేశారు. ముస్లింలను, పూజారులను,ఎస్సీ, బిసి తదితర అన్ని వర్గాలను మోసం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారా చెంప పెట్టు కొట్టాలని ఎంపీ హర్షకుమార్ పిలుపునిచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల్లో బెస్ట్ క్యాండెట్ సుందర్ ఒక్కరే,అతనికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై

## తొలిసారి శంఖం ఊదింది విద్యావంతులే

**- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై తొలిసారి శంఖం ఊదింది విద్యావంతులే అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలోని ప్రగతి డిఎస్సీ కోచింగ్ సెంటరులో డీఎస్సీ విద్యార్థులతో మంత్రి సుభాష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జగన్ ఒక ఉన్మాది అని గ్రహించిన విద్యావంతులు, ఉపాధ్యాయులు వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి సామాన్య ప్రజలను చైతన్యపరచి కూటమికి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో అత్యధికంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్వచ్చాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేదలపాలిట వరం అన్న క్యాంటీన్

**ఆకస్మికంగా తనిఖీ చేసిన అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నార్తుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు అందరికీ ఉపయోగకరంగా ఉంటున్నాయని మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్డు లోని అన్నా క్యాంటీన్ ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వండి వడ్డించిన భోజనాన్ని స్వయంగా ఎమ్మెల్యే ఆరగించారు. ఈ సందర్భంగా అక్కడ అన్న క్యాంటీన్ కు వచ్చిన వారిని నాణ్యత గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అన్నం చాలా బాగుంటుందని అక్కడ తిన్నవారు ఎమ్మెల్యేకు వివరించారు. ఆహార పదార్థాల లను తిని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్ కు వచ్చేవారికి నాణ్యమైన భోజనం అందివ్వాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు పాలచర్ల శిరీష్ తదితరులు ఉన్నారు.

## కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ పూర్తి చేస్తాం

**- కోటిపల్లి -ముక్తేశ్వరం బ్రిడ్జి రోడ్డు సాధిస్తాం - కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం - మంత్రి సుభాష్,ఎంపీ హరీష్ ధీమా**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** సమన్వయంతో పని చేస్తాం. అభివృద్ధిలో పోటీ పడతాం. ప్రగతి సాధిస్తాం ఇదే మా నినాదం అంటూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్‌లు వెల్లడించారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా మంత్రి సుభాష్, ఎంపీ హరీష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణలు శుక్రవారం రామచంద్రపురంలో విస్తృత ప్రచారం చేపట్టారు. తొలుత విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ, అనంతరం విఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల మరియు లయన్స్ క్లబ్ కల్యాణమండప ఆవరణలో జరిగిన ఎన్నికల ప్రచార సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజం పట్ల ఎంతో అవగాహన ఉన్న విశ్రాంత ఉద్యోగులు, పట్టభద్రులు సమ సమాజ స్థాపన నిర్మాణానికి కృషి చేస్తున్న ఎన్డీఏ కూటమి పాలనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్ధతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లు విశేష కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు రూ.4 నుంచి 15 వేల వరకు ఇస్తూ చరిత్ర సృష్టించామన్నారు. రాష్ట్ర పురోభివృద్ధి దిశగా ఉద్యోగ, ఉపాధి కల్పన, నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అలానే అమలాపురం పార్లమెంట్ ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పూర్తి స్థాయిలో మద్దతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి సత్యం, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల విజయానికి ప్రచారం ముమ్మరం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయం తథ్యమని, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్‌కు అఖండ విజయం చేకూర్చాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మండపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రాజాన రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన రాయవరంలో టిడిపి సీనియర్ నాయకుడు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వుండవల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకునితో కలసి, కూటమి నేతలు ఎన్నికల ప్రసారం నిర్వహించారు.ఈ సందర్భం గా రాజాన రమేష్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 7400 ఓట్లు ఉండగా ఇప్పటికే సుమారుగా 6500 వందల మంది ఓటర్లను కలిసి ఓట్ల అభ్యర్థి చేయమన్నారని, వెళ్లిన ప్రతిచోట అంతా సానుకూలంగా స్పందించారని పేరాబత్తుల రాజశేఖర్ కు అఖండ విజయం సాధించడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లొల్ల గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు,టిడిపి సీనియర్ నాయకుడు కర్రి వెంకట రెడ్డి (కృష్ణ),గ్రామటిడిపి నేతలు నల్లమిల్లి రమేష్ రెడ్డి(జి.జి), మల్లిపూడి చిన్న , వల్లూరి శ్రీనివాస్ చౌదరి,మూర్తినీడి శ్రీనివాస్ చౌదరి, ఉండవల్లి శ్రీనివాస్, జనసేన నాయకులు దేవిశెట్టి కోటేశ్వరరావు (చిన్ని),దేవిశెట్టి కరుణ్ కుమార్, కామన సురేష్,నేతల సురేష్, రొంగల అప్పారావు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పారిశుధ్య పనుల తనిఖీ

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ పనుల తనిఖీల్లో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ శుక్రవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా భానుగుడి నుంచి కొండయ్య పాలెం వెళ్లే మిలటరీ రోడ్డు,తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, చెత్త సేకరణ ఎలా జరుగుతోంది వంటి విషయాలపై ఆరా తీశారు. పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవం

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రాథమిక స్థాయి నుంచి తెలుగు భాషను కచ్చితంగా అమలు చేయకపోవడంతో మాతృభాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని ప్రముఖ విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని భాషలకే ప్రాధాన్యం లభిస్తుండడంతో వచ్చే రెండు దశాబ్దాల్లో వేలాది భాషలు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. విద్యా బోధనలో మాతృభాష ప్రాధాన్యాన్ని గుర్తించడమే మాతృభాష దినోత్సవం అని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,ఎస్. శ్రీ నగేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.







## 22(ఏ) నుండి
# ప్రైవేట్ భూములకు విముక్తి

- సర్కార్ ఆదేశాలు - మొత్తం సర్వే నంబర్ నిషేధ జాబితాలో వద్దు. - ప్రైవేటు భూములకు సర్వే, సబ్ డివిజన్ చేయాలి. - ఆన్లైన్ విన్నపాలపై కలెక్టర్ కమిటీ పరిశీలన. - హౌసింగ్ బోర్డు కాలనీలు, నివాస స్థలాలకూ స్వేచ్ఛ. - స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితులు, మాజీ సైనికుల భూములకు విముక్తి. - రెవెన్యూ స్పెషల్ సీఎస్ సిసోడియా మార్గదర్శకాలు. - విముక్తి కల్పించాల్సిన వాటిలో ముఖ్యమైనవి






**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో 1954, జూన్ 18కి ముందు అసైన్ చేసిన భూములను 22(ఏ) నుంచి తొలగించాలని 2018, నవంబరు 16న ప్రభుత్వం ఇచ్చిన జీవో 575ను కలెక్టర్లు అమలు చేయాలి. అంటే, ఆ కేటగిరీలోకి వచ్చే భూములను సాధారణంగానే నిషేధ జాబితా నుంచి తొలగించాలి. ఈ మేరకు జిల్లా రిజిస్ట్రార్లకు రిపోర్టు ఇవ్వాలి. రైతులకు హక్కులు దక్కిన చుక్కల భూములను నిషేద జాబితా నుంచి తొలగించాలి. 2022, మార్చి 23న ప్రభుత్వం ఇచ్చిన మెమో ఆధారంగా రైతులకు హక్కులు ఉన్న చుక్కల భూము లను 22(ఏ) నుంచి తొలగించాలి. రాష్ట్రంలో 1954, జూన్ 18కి ముందు ఆసైన్ చేసిన ఆనాధీన భూములను నిషేధ జాబితా నుంచి తొలగించాలంటూ 2022, సెప్టెంబరు 26న ప్రభుత్వం ఇచ్చిన జీవో 649ను అమలు చేయాలి.

# కిసాన్ లబ్ది పొందాలంటే ఈ - రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

**- ఈ-రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయవరం మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి రైతు విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) కార్యక్రమాన్ని పసలపూడి రైతు సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఏఓ మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆలమూరు ఏడిఏ పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా రైతు విశిష్ట సంఖ్య నమోదు ఏ విధంగా జరుగుతుందో క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు ఈ రైతు విశిష్ట సంఖ్య ఎందుకు చేయించుకోవాలి అనే విషయం మరియు అదేవిధంగా ఉపయోగాలను రైతులకు తెలియపరిచారు. సొంత భూమి కలిగి ఉన్న ప్రతి రైతు కూడా ఈ రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని దీని యొక్క ముఖ్య ఉద్దేశం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున ప్రతి రైతు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే,11 అంకెల రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవలెను. ఇప్పటివరకు రాయవరం మండలంలో 3538 మంది సొంత రైతులు అదేవిధంగా జిల్లాలో 80089 మంది రైతులు నమోదు చేసుకోవడం జరిగినదని, మిగిలిన వారు ఈనెల 24వ తారీఖు లోపల తప్పనిసరిగా చేయించుకోవలెను ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి పీఎం కిసాన్ లబ్ది పొందాలంటే ఈ రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరిగా ఉండవలెను. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శివశంకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు షారుని,పిఎసిఎస్ సీఈవో రాజా రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యలపై
# పోరాడే వ్యక్తి పేరా బత్తుల రాజశేఖర్

- కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కృషి చేయండి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్
- చైర్మన్ తోట సుధీర్ పిలుపు




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ మెయిన్ రోడ్‌లో గల బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద కూటమి నాయకులు రాజశేఖర్ గెలుపుపై పట్టభద్రులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఫిబ్రవరి 27న జరగబోవు ఉమ్మడి తూర్పుగోదా వరి జిల్లాల పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీగా పేరా బత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని జిల్లాలో ఉన్న కూటమి నాయకులకు పిలుపునిచ్చారు. బ్యాలెట్ పేపర్లో మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ బాక్స్ పై రాసి ఓట్లు వేయవలసిందిగా పట్టభద్రులను తోట సుధీర్ కోరారు ఈ కార్యక్రమంలో అడబాల సత్యనారాయణ,ఆట్ల సత్యనారాయణ, సుంకర సురేష్, వీర మహిళలు సోనీ ఫ్లోరెన్స్, హైమావతి, వాణి, సుంకర రామకృష్ణ, తుమ్మలపల్లి సీతారాం, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులు శ్రద్ధగా చదివితే ఉత్తమ ఫలితాలు

**- ఆర్జేడీ నాగమణి**




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులు శ్రద్ధగా చదివితే పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని రాష్ట్ర ప్రాథమిక విద్య రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.నాగమణి సూచించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ గాడిమొగ తమ సామాజిక బాధ్యతలో భాగంగా స్థానిక దంటు కళాక్షేత్రంలో భైరవపాలెం,గాడిమొగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల సుమారు 160మంది పదవ తరగతి విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం, అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్జేడీ నాగమణి పరీక్షలలో విజయం సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలుకువలు వివరించారు. పడాల చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు పదవ తరగతి అనంతరం ఉన్నత విద్య అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సీఎస్ఆర్ హెడ్ పోతాప్రగడ సుబ్రహ్మణ్యం, హెచ్ఆర్ మేనేజర్ శివకుమార్, పాల్గొన్నారు. అనంతరం పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు.

## పేరాబత్తుల రాజశేఖర్‌ను
# అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**- ఎమ్మెల్యే**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరాబత్తులను గెలిపించాలని ఎంపీ సానా కార్యాలయ నేతలు పిలుపు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రులనియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసన మండలికి పంపించాలని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన కార్యాలయం సిబ్బంది పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ సానా కార్యాలయ సిబ్బంది పత్రిక సమా వేశం నిర్వహించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపించా లని ప్రతిక్షణం ఆలోచించే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాల మేరకు పేరాబత్తులకు ఓటు వేయాలని పట్టభద్రులను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో న్యూటన్ ఆనంద్, మేక లక్ష్మణరావు, చలపతి, హరిష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాలకు గురి కావద్దు

**- ట్రైని అధికారి సుష్మిత**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం ఎస్ న్ క్యాంపకాకినాడ లో ప్రొబేషనరీ ట్రైనింగ్ లో ఉన్న 2023 సివిల్ సర్వీసెస్ బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఆర్. సుస్మిత ఇంటరాక్టివ్ సెషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. పొచయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుస్మిత విద్యార్థులతో సైబర్ నేరాలు, రోడ్డు భద్రత మరియు ఆమె యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రయాణం గురించి మాట్లాడారు. తాను తమిళనాడు రాష్ట్రంలోని సేలం జిల్లాకు చెందిన వ్యవసాయ కుటుంబం నుండి వచ్చాను అని తనతో పాటు తన సోదరి కూడా అల్ ఇండియా సర్వీసెస్‌లో ఐఏఎస్ అధికారి పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది అని తెలిపారు. ఇంటరాక్టివ్ సెషన్ లో విద్యార్థుల నుండి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ సిద్ధం, సామాజిక సమస్యలు మరియు ఇతర ప్రస్తుత అంశాలపై ఎన్నో ప్రశ్నలకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ డి. అజయ్ రతన్, డాక్టర్ నాని బాబు, డా మధుకుమార్, శ్రీనివాస్ డాక్టర్ గోపీ, మణికంఠ, మనోజ్ దేవ, తిమ్మాపురం మహిళా పోలీస్ ఏ ఈశ్వరి మరియు ఇతర బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై లలితా దేవి**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఒకప్పుడు నగరాలకి పరిమితమైన సైబర్ నేరగాళ్ల మోసాలు ఇప్పుడు పట్టణాలకే కాకుండా గ్రామాలకు కూడా విస్తరించాయి అని అన్నారు. బ్యాంకులు పేరు తో ఫోన్ చేసి ఓటిపి తెలుసుకుని మోసం చేస్తున్నారని అన్నారు .అదేవిధంగా లోన్ యాప్స్ ద్వారా కూడా మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీకి ఫోన్ చేయాలని అన్నారు. కొత్త నెంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చినా, మెసేజ్ వచ్చినా దానికి స్పందించరాదని అన్నారు. వ్యక్తిగత వివరాలు, ఆధార్ ,ఫోన్, బ్యాంక్ అకౌంట్, ఏటీఎం తదితర సమాచారాన్ని ఎవరికీ షేర్ చేయరాదని అన్నారు. పోలీసులమని చెప్పి భయపెడితే వారికి డబ్బులు పంపకుండా వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అదేవిధంగా వృద్ధులు కుటుంబ సభ్యులతో తప్ప వేరే వారితో కలిసి జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయరాదని అన్నారు. యువకులు పలువురు ఆన్లైన్ గేమ్ ఆడి లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని కొందరైతే తల్లిదండ్రులను కూడా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు అని ఈ ఊబి లోకి దింపుతున్నారని లలితా దేవి ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో లలితా దేవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ అధికారి ఉష, మాజీ సైనికోద్యోగి ఎస్. శ్రీ నగేష్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, పి పార్థసారథి, రాజా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పి.రాజశేఖర్‌ను
# అధిక మెజారిటీతో గెలిపించాలి

**- కూటమి అభ్యర్థులు ప్రచారం**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** టీడీపీ. జనసేన, బీజేపీ బలపరిచిన కూటమి ఉభయగోదావరి జిల్లాల నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అల్లవరం మండల టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు కోరారు. అల్లవరం జడ్పీ హైస్కూల్‌తోపాటు అల్లవరం పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి పట్టభద్రల ఓటర్లను ఓటును అభ్యర్థించారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని, నిరుద్యోగులు, ఉద్యోగులు ఇలా అందరి సమస్యలను పరిష్కారానికి అంకిత భావంతో కృషిచేసే రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అభ్యర్థి రాజశేఖర్ రూపొందించిన మ్యానిఫెస్టోను ఓటర్లుకు అందజేశారు.

**టెలిగ్రామ్ యాప్ గురించి అవగాహన..**

టీడీపీ టెలిగ్రామ్ యాప్ గురించి సమన్వయ కమిటీ నాయకుడు బండిగుప్తాపు సత్తిబాబు గృహం వద్ద జరిగిన సమావేశంలో ఎన్నిలక పరిశీలకుడు పెచ్చేట్టి బాబు హాజరై పలు విషయాలపై అవగాహన కల్పించారు. దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, నడిరపల్లి సుబ్రహ్మణ్యంరాజు, గోసంగి స్టాలిన్ బాబు, మండల కార్యదర్శి కొపనాతి తాతాజీ, గ్రామకమిటీ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీరామ్, రాసూరి రాంబాబు, కంకిపాటి వీరబాబు, పోతుల నాగరాజు, కొల్లు విష్ణుమూర్తి, యాళ్ల కాసుబాబు, కంకిపాటి గోపీ, మంతెను సురేష్ రాజు, నార్గాని శ్రీనివాస్, ముత్యాల బాబి, నాతి లెనిన్‌బాబు, చిట్నీడి దానం నాయుడు, చిట్నీడి శ్రీనివాసరావు, తిక్కిరెడ్డి శ్రీనివాస్, ముత్తాబత్తుల రాంబాబు, చుట్టూరి శ్రీనివాసరావు, గుబ్బల రామప్రసాద్, ఐటీడీపీ నాగరాజు, గెద్దాడ శ్రీనివాసరావు, పరసా కిరణ్, సుంకర వెంకటేశ్వరరావు, రాయుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

## ఇనుగంటి వారి పేటలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
### పట్టించుకోని పంచాయితీఅధికారులు




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం ఇనుగంటివారి పేటలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. పారిశుద్ధ్యం పనులు అటకెక్కాయి. డ్రైనేజీ పూడికతీత తీయకపోవడంతో నీరు రోడ్లపై ప్రవహిస్తున్న పరిస్థితి. డ్రైనేజీలో నీరు నిలిచిపోవడం వలన దోమల సమస్య విపరీతంగా పెరిగిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా దోమలు సంచరిస్తున్నాయని వీటి వలన రోగాలు ప్రబలే అవకాశం ఉందని,దానికి బాధ్యులు ఎవరని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత గ్రామసభలో పంచాయతీ అధికారులు తీర్మానం చేసారని పంచాయితీ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజి పూడిక తీత చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## విద్యా బాలమందిర్ లో
# కవలలు దినోత్సవం

**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్:** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో కవలలు మా పాఠశాలలో విద్యాభ్యాసం చేయుచున్నారు. రామోజు జయమణి విమల, జయమణి ముద్ర (7వ తరగతి) గ్రంధి ఆదిత్య సత్య సాయిరామ్, లక్ష్మి ప్రసన్న (5 వ తరగతి) కుడిపూడి శ్రావ్య కుడిపూడి శైలు (1వ తరగతి) చదువుతున్నారు. వీరిని కరస్పాండెంట్ రామోజు అనురాధ ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.




విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


# కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి.. ఉత్తీర్ణత చాలా సులభం

**- విద్యార్థులకు పరీక్షలపై అవగాహన**




**ద్రాక్షారామం, విశ్వం వాయిస్ న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) రామచంద్రపురం మండలం ఆధ్వర్యంలో శుక్రవారం మండల అధ్య క్షులు కొప్పిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ద్రాక్షా రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఆవరణలో విద్యార్థులకు పరీక్షల పై అవగాహన సదస్సు నిర్వహించారు. పీఎంపీ సభ్యురాలు జమీల సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ విశ్రాంత వైద్యాధికారి, సైకాలజిస్ట్, అసోసియేషన్ ముఖ్య సలహాదారు డాక్టర్ ఎంవీఆర్ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో భయం ఆందోళన లేకుండా ఉండేందుకు తీసు కోవ లసిన జాగ్రత్తలు వివరించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉత్తీర్ణత సాధించడం చాలా సులభం అని అన్నారు.విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేసారు. తల్లిదండ్రులను గురు వులను గౌర వించడం అలవర్చుకోవాలని సూ చించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహె చ్ రత్న పద్మావతి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్ర మం నిర్వహించి స్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు పిఎంపి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బళ్ళా శ్రీనివాసరావు, పి దేవానందం లు మాట్లాడుతూ విద్యార్థులు మానసి కంగా ఉత్సాహంగా ఉండుటకు వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన సదస్సు లో విద్యార్థులు పాల్గొనాలని, ఇవి ఎంతగానో ఉప యోగపడతాయని అన్నారు. కోనసీమ జిల్లా కోశాధికారి, మండల కార్యదర్శి మట్టా వీరబాబు, ఎస్ఎమ్సీ చైర్మన్ కే నాగజ్యోతి,వైస్ చైర్మన్ పి మాణిక్యాంబ, గ్రామ పెద్దలు నామా వెంకన్న, ఉపా ధ్యాయులు కె శ్రీమన్నారాయణ, జీవీఎస్ సుబ్ర హ్మణ్యం, అరవ విస్సు,జీ సత్తిబాబు,ఎస్ఎమ్సీ సభ్యు లు అంజిబాబు, సురేష్,శివ,హీరా,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఉషు పోటీల్లో మరింత ప్రతిభ రాణించాలి

**అంతర్జాతీయ ఒలంపిక్స్ పోటీలలో పాల్గొని ఖ్యాతిని పెంచాలి..**
**- పోటీలు తిలకించిన గుడూరి, రౌతు,అజ్జరపు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎపి స్టేట్ వుషూ లీగ్ 2024-25 సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ విభాగం పోటీలు స్థానిక జెఎన్ రోడ్‌లో ఉన్న చెరుకూరి వీర్రాజు, సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో వుషూ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి హాజరైన వుషూ క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో తలపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ గుడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు రౌతు సూర్య ప్రకాశరావు తదితరులు పోటీలను తిలకించి క్రీడాకారుల ప్రతిభను కొనియాడారు. వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా ఇక్కడ వుషూ పోటీలు నిర్వహిస్తున్న జిల్లా అధ్యక్షుడు అజ్జరపు వాసుని అభినందించారు. ప్రాచీన కళల్లో ఒకటిగా ఉన్న ఈ క్రీడకు ఒలింపిక్స్‌లో కూడా ప్రాధాన్యత ఉందన్నారు. ఇక్కడ నుంచి క్రీడాకారులు ఒలింపిక్స్ వెళ్లి పతకం సాధించాలని ఆకాంక్షించారు. యువతులు, విద్యార్థి నులు శారీరకంగా, మానసికంగా ధృడంగా తయార య్యేందుకు ఈ వుషూ క్రీడ దోహదం చేస్తుంద న్నారు. ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే క్రీడాకారులు మరింత ప్రతిభ ప్రదర్శిస్తారన్నారు. అజ్జరపు మాట్లాడుతూ రెండ్రోజుల పాటు జరిగిన ఈ పోటీలకు 250 మంది హాజరయ్యారని రాష్ట్ర స్థాయి లో ప్రతిభ చూపిన వారు జాతీయ స్థాయి పోటీలకు వెళతారన్నారు. ఫౌండర్, ఆర్గనైజర్ ముత్యాల రావు మాట్లాడుతూ చైనీస్ మార్షల్ ఆర్ట్స్‌కి చెందిన ఈ వుషూ క్రీడ గుర్తింపు ఉందన్నారు. అనంతరం క్రీడా కారులను ప్రతిభను తిలకించి ఆశ్చర్య చకితు లయ్యారు. కార్య క్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర సింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంద రరావు, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మూడు పంచాయతీలు ప్రధానమంత్రి టీబీ ముక్త్ కి ఎంపిక-డాక్టర్ వసుంధర



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని మునగాల కాపవరం రాజవరం మూడు పంచాయతీ ప్రధానమంత్రి టీవీ ముక్తాకి ఎంపికయ్యాయని జిల్లా అదనపు వైద్యాధికారిణి జిల్లా లెప్రసీ ఎయిడ్స్ క్షయ నివారిణి అధికారిణి డాక్టర్ ఎన్ వసుంధర అన్నారు.శుక్రవారం కోరుకొండ మండలంలోని మునగాల, రాజవరం, కాపవరం పంచాయతీల్లో ప్రధానమంత్రి టీబీ ముక్త రికార్డులను పరిశీలించి, ఎటువంటి కేసులు నమోదు కాకపోవడంతో పరి శీలన బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈసంద ర్భంగా డాక్టర్ ఎన్ వసుంధర మాట్లాడుతూ మండలంలో కాపవరం, మునగాల, రాజవరం గ్రామాలు 2023లో టీబీ ముక్త్ పంచాయతీలుగా ఎంపిక అయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు ఎటువంటి కేసులు నమోదు కాకపోవడంతో 2024కు సంబంధించి మూడు గ్రామాలు సిల్వర్ మెడల్స్ కు ఎంపిక అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. మరో గ్రామం జంబూపట్నం 2024కి బ్రాంజ్ మెడల్ కి ఎంపిక అవుతుం దన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన పథకం గత ప్రభుత్వలు 500 రూపాయలు ఇచ్చేవని, గత ఏడాది నవంబర్ నుండి దాన్ని వెయ్యి రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. 2024లో చేసిన టీబీ నిర్ధారణ పరీక్షలు,నమోదైన టీబీ రోగుల వివరాలు,నిక్షయ్ పోషణ యోజన పథకం, పోషకాహార కిట్లు,2023 సంవత్సర అవుట్ కమ్ లను ప్రభుత్వ మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేంద్రబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎన్ఎ మ్ఓ హారిక, డాక్టర్ జ్ఞానచంద్ర, చైతన్య,టీబీ సూపెర్వైసర్ శ్రీనివాస్, అమృత, పార్వతీశం, మౌనిక, శ్రీనివాస్, రాజ్ కుమార్, కుసుమ, ఏఎన్ ఎం, ఆశ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భౌ..వావ్..సమర్పణలో 23న ఆర్ బిసి సీజన్ 2హేవ్ లాక్ షో..

- ప్రత్యేక ఆకర్షణగా ఏపీ బ్రీడ్ కొల్లేటి జాగిలం షో..
- మన రాష్ట్ర జాతి కుక్కలను కాపాడుకుందాం
- నిర్వాహకులు తరణ్ కలిం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బౌ.. వావ్ పెట్ షాపీ, స్పా సమర్పణలో ఈ నెల 23న రాజమండ్రి బ్రీడ్ చాంపియన్షిప్ సీజన్ 2 హేవ్ లాక్ షో (డాగ్, కేట్ షో) నిర్వహిస్తున్నట్లు బౌ.. వావ్ పెట్ షాపీ, స్పా నిర్వాహకులు తరుణ్ కలిం తెలిపారు. గత సీజన్ 1 నిర్వహించిన జెఎన్ రోడ్డులోని ఐరన్ హిల్ ఎదురుగా గల దారా గ్రౌండ్స్ లో 23 మధ్యాహ్నం 4 గంటల నుండి షో జరుగుతుందని తెలిపారు.డాగ్ షో నిర్వహిస్తున్న దారా గ్రౌండ్స్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తరుణ్ కలిం మాట్లాడుతూ రాజమండ్రి బ్రీడ్ చాంపియన్షిప్ సీజన్ 1కి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. ఇటీవల చెన్నైలో కెనల్ క్లబ్ ఆఫ్ ఇండియా నిర్వహించిన డాగ్ షోకి హాజరు కాగా రాజమండ్రి బ్రీడ్ చాంపియన్షిప్ అద్భుతంగా నిర్వహించామని అక్కడివారు కితాబు ఇచ్చారని అన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని సీజన్ 2 మరింత గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్నామన్నారు.ఉభయ గోదావరి జిల్లాలకు వారధిగా హేవ్ లాక్ బ్రిడ్జి నిలిచిందని, తాము నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు వారదిగా నిలవాలని హేవ్ లాక్ షోగా నామకరణం చేశామన్నారు. ఈ షోలో 50 రకాల డాగ్స్, కేట్ బ్రీడ్ లు పాల్గొంటాయని తెలిపారు. సీజన్ 1లో ఎపి, తెలంగాణా, ఒరిస్సాల నుంచి బ్రీడ్ లు పాల్గొన్నాయని, సీజన్ 2కి కర్నాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల నుండికూడా బ్రీడ్ లు హాజరు అవుతాయని తెలిపారు. చాంపియన్ గా నిలిచిన డాగ్ కు రూ.50వేలుబహుమతి అందజేస్తామని తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి బ్రీడ్ లను పెట్ డాగ్ ప్రేమికులు ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న తరుణంలో మన రాష్ట్ర బ్రీడ్ అయిన కొల్లేటి జాగిలం యొక్క విశిష్టత తెలియజేసే విధంగా కొల్లేటి జాగిలం డాగ్ ప్రత్యేక షో జరుగుతుందన్నారు. పెట్ డాగ్ లకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నది వాటి యజమానులతో మాట్లాడితే అర్థం అవుతుందన్నారు.ఈ షోకు హాజరయ్యే ప్రతి పెట్ డాగ్ కి ఎఆర్వి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో కూలర్ లు, మంచినీటి సదుపాయం కల్పిస్తున్నామన్నారు. డాగ్ లకు శిక్షణ ఇవ్వడంపై లైవ్ డెమానిస్ట్రేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీజన్ 1లో ఇచ్చిన హామీ మేరకు 300 స్ట్రీట్ డాగ్స్ కి స్కిన్ డీసీజస్ రాకుండా ఐవిన్మెట్రిన్ డోస్లు,50 డాగ్స్ కు వాక్సినేషన్ చేయించామని, ప్రమాదాలకు గురైన 10 డాగ్లకు ట్రీట్మెంట్ అందించామని వివరించారు ప్రమాదాలకు గురైన డాగ్ కు చికిత్స అందించడానికి ఎప్పుడూ తమ క్రూ సిద్ధంగా ఉంటుందన్నారు. 23న సాయంత్రం 4 నుండి రాత్రి 10 గంటల వరకు జరిగే ఈ షోలో పాల్గొనే వారు మధ్యాహ్నం 2గంటలకల్లా హాజరయితే త్వరిత గతిన పోటీలో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. సీజన్ 1 విజయవంతంగా నిర్వహిం చడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే ఆదరణ సీజన్ 2కి అందించాలని కోరారు.ఈ షోకి ముఖ్య అతిధిగా తెలంగాణా కెన్నిల్ క్లబ్ కార్యదర్శి, కెన్నల్ క్లబ్ ఆఫ్ ఇండియా సభ్యులు విశాల్ సుదాన్, జడ్జిలుగా ప్రొఫెషనల్ ట్రైనర్ లు టి సతీష్ గౌడ, జి దినేష్ గౌడలు పాల్గొంటారని తెలిపారు. విలేకర్ల సమావేశంలో శ్రీను, నాగేంద్ర, నాని, దీపక్, అఖిల్, బాజీ పాల్గొన్నారు.

# పోలీసులు గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి

**- జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించిన శ్రీభారతశక్తిపీఠం గౌరవ అధ్యక్షులు భారతానంద మహారాజ్**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గోవులను అక్రమ రవాణా ను అరికట్టాలని శ్రీ భారత్ శక్తిపీఠం అధ్యక్షులు, హిందూ మహాసభ దక్షిణ భారత ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ భారతానంద్ మహారాజ్ పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్నం నుంచి, రాజమహేంద్రవరం విచ్చేసిన ఆయన జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించామని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం జిల్లాల నుంచి కాకినాడ, రాజమండ్రి, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కలుపుకొని విజయవాడ మీదుగా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా గోవుల అక్రమ రవాణా జరుగుతుందని తెలిపారు.ఈ సంఘటనలపై పోలీసులు అక్రమ రవాణా వ్యాపారాలపై కేసులు పెట్టినా కూడా ఈ వ్యాపారం ఆగడం లేదని అన్నారు. దీనికి కారణం ఏమిటి అనేదానిపై ఎస్పీ దృష్టి సారించాలని సూచించారు. తూర్పుగోదావరి జిల్లాలో గోకవరం మండలం, కృష్ణుడి పాలెం లో గత ఐదారు సంవత్సరాల నుంచి కొన్ని వేల పశువుల్ని పోలీసులు సంరక్షణపై పెట్టడం జరిగింది తెలిపారు. కానీ అక్కడ ఉన్న గోశాలలో ఒక్క గోవు కూడా లేదని అన్నారు . దీనిపై ఎన్జీవో సంఘాలు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ గోశాల కౌ అండ్ యానిమల్ రెస్క్యూ గోశాలపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో పలు స్టేషన్లో వేలపై కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ గోశాలనూ గొల్ల దినేష్ కుమార్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, తెలంగాణ, కేరళ, చెన్నై రాష్ట్రాలకు అక్రమంగా గోవులను ఎగుమతి చేసే స్మగ్లర్ కు ముఖ్య అనుచరుడు అని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. రంజాన్ నెలలో గోవుల అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసుల సహకారంతో గోవుల అక్రమ రవాణా అరికట్టాలని కోరారు. గోవుల అక్రమ రవాణాలను అరికట్టకపోతే పాకిస్తాన్ లో లీటర్ పాలు రూ 120లకు అమ్ముతారని,అదే పరిస్థితి మన భారతదేశంలో కూడా వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓం భారత్ శక్తిపీఠం అధ్యక్షులు, హిందూ మహాసభ దక్షిణ భారత ఆర్గనైజింగ్ సెక్రటరీ 12 సంస్థల గౌరవ అధ్యక్షులు భారతానంద్ మహారాజ్, విశాఖపట్నం జిల్లా పలువురు సాధు పుంగవులు, రాజమండ్రి జిల్లాలకు సంబంధించిన సోషల్ సర్వీస్ సంఘాలు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు,పిల్లలకు పాలిచ్చే తల్లులు
# పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలి

**రామకృష్ణ మిషన్ కేంద్రం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో పౌష్టికా ఆహార కిట్స్ పంపిణీ**
**స్వామి రఘువీరానందజీ మహారాజ్**
**ప్రాజెక్టు డైరెక్టర్, ఐసిడిఎస్ కే కె.విజయ కుమారి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గర్భిణీ స్త్రీలు,పిల్లలకు పాలిచ్చే తల్లులు పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలని ప్రాజెక్టు డైరెక్టర్,ఐసిడిఎస్ కే కె.విజయ కుమారి అన్నారు. శుక్రవారం శంభునగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ లో స్వామి రఘువీరా నందజీ మహారాజ్,డి.ఎమ్.హెచ్.ఓ. కె. వెంకటేశ్వరరావు,ఐసిడిఎస్ కె.విజయ కుమారి లతో కలిసి రామకృష్ణ మిషన్ కేంద్రం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం తో పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉండా లంటే గర్భిణీ స్త్రీలు ఐరన్, కాల్షియం, విటమిన్లు ఉండే పోషకాలు వారు తీసుకునే ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఐరన్, కాల్షియం విటమిన్లు, ఉండే విధంగా చూసు కుంటే పిల్లల ఐక్యూ పవర్ పెరుగు తుందని తెలిపారు. పిల్లలు బరువు,ఎత్తు,తెలివితేట లు పెరగాలంటే గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంపూర్ణ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ, కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రామకృష్ణ మిషన్ కేంద్రం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో సి ఎస్ ఆర్ యాక్టివిటీ లో భాగంగా పౌష్టికాహార కిట్స్ ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. 125 మంది గర్భిణీలు మరియు బాలింతలకు, 75 మంది 0-3 సం.లు వయస్సు గల పి ల్లలకు డా.సునీత, డా. ఎస్. మణికంఠ, వైద్య పరీక్షలు నిర్వహించా మన్నారు.వీరికి ఉచితంగా మందులు పంపిణీ మరియు పౌష్టికాహార కిట్స్ పం పిణీ చేయడం జరిగిందన్నారు. రామకృష్ణ మిషన్ కేంద్రం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో నిర్వహించే మాతా శిశు సంరక్షణ పథకంలో భాగంగా స్వామి రఘువీరానందజీ మహారాజ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11వ తేదీ నుండి 8 మెడికల్ క్యాంపులు,429 మంది గర్భిణీలు మరియు బాలింతలు, 277 మంది 0-3 సం..లు వయస్సు గల పిల్లల కు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు మరి యు పోషకాహారం కిట్స్ పంపి ణీ చేయడం జరిగిందన్నారు. ఈ క్యాంపులు మార్చి నెలాఖ రు వరకు నిర్వహిస్తామని స్వామీజీ తెలియజేసారు. గర్భిణీలు మరియు బాలింతల పౌష్టికాహార కిట్స్: 1) నువ్వుల ఉండలు 250 గ్రా.లు, 2) ఆర్గానిక్ బెల్లం 250 గ్రా.లు, 3) వేరుశనగ గుళ్ల చిక్కీ 250గ్రా.లు, 4) అరిశెలు 7, 5) డ్రైఫ్రూట్స్ లడ్డులు 100 గ్రా.లు, 6) ఖర్జూరం 500గ్రా.లు, 7) కరివేపాకు పొడి 100 గ్రా.లు, 8) మునగాకు పొడి 100 గ్రా.లు, 9) హేండ్ వాష్ 100 మి.లీ., 10) టూత్ బ్రష్ 1,11) నెయిల్ కట్టర్ 1. 0-3 వయస్సు గల పిల్లలకు పౌష్టికాహార కిట్స్: 1) తేనె 100 గ్రా.లు, నెయ్యి 100గ్రా.లు, వేరుశనగ గుళ్ల చిక్కీ 250 గ్రా.లు, ఎసరపప్పు 250 గ్రా.లు, రాగిపిండి 250గ్రా.లు, బన్సీరవ్వ 250 గ్రా.లు, కందిపప్పు 250గ్రా.లు, ఆర్గానిక్ బెల్లం 250గ్రా.లు, చ్యవనప్రాశ 250 గ్రా..లు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ. పి. ప్రసన్న లక్ష్మి, వార్డు మెంబర్, కే ఆటోని దాస్, జి. రామారావు డా.దిలీప్ కుమార్, డా.సంధ్య,ఏ.ఎన్. ఎమ్లు, రామకృష్ణ మిషన్ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హెూమియో వైద్యశాలను పునర్నిర్మించాలి




**దేవీపట్నం,విశ్వం వాయిస్ న్యూస్:** రంపచోడవరం నియోజక వర్గం, దేవీపట్నం మండలం, ఇందు కూరుపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ హెూమియో వైద్యశాల పూర్తిగా శిథిల వ్యవస్థలో ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉందన్నారు. కావున సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ హెూమియో వైద్యశాలను పున నిర్మించి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వాలంటీర్లు, ఆదివాసి జేఏసీ నాయకులు యలగాడ నాగేశ్వర రావు, కారం రామన్న దొర, నడిపూడి ఎర్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవకార్యక్రమం నిర్వహణ



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్::** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ తెలియజేసారు. ఈ సందర్భంగా "మాతృభాషలోనే విద్యాబోధన- ఆవశ్యకత" అనే అంశం మీద జాతీయ స్థాయి వేబినార్ నిర్వహించడం జరిగినది. గోవింద రాజస్వామి ఆర్ట్స్ కళాశాల, తిరుపతి తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ పి. శివకుమార్ ముఖ్య వక్తగా వేబినార్ లో పాల్గొని మాతృభాష గొప్పతనాన్ని వివరిస్తూ మాతృభాషలోనే మన అభివృద్ధి దాగి ఉన్నదని మాతృభాష ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సి.ఆర్.పి.ఎఫ్ ఆద్వర్యంలో గిరిజన యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గిరిజన యువకులకు సి.ఆర్.పి.ఎఫ్ ఆద్వర్యంలో జనవరి 27.నుండి ఫిబ్రవరి 21.వరకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ కల్పించారు. శుక్రవారం ఇ/42 బెటాలియన్ కమాండెట్ ధర్మప్రకాష్ చేతుల మీదుగా, శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు ఎల్.ఎల్.ఆర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇ/42 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెట్ పి.దివాకర్, సి.ఆర్.పి.ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులకు పట్టం కడదాం

### విజ్ఞతతో ఆలోచించే విజ్ఞానవంతుడు రాజశేఖర్
### ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు కణితి మధు



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ , పాలమడుగు గ్రామాలలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం శుక్రవారం టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు కణితి మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కణితి మధు మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి విజ్ఞానవంతుడైన పేరాబత్తుల రాజశేఖరానికి పట్టం కట్టాలని కణితి మధు పిలుపు నిచ్చారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి కూటమి అభ్యర్థిగా పోటీలో నిలిచిన పేరాబత్తుల రాజశేఖరం మంచి ఆలోచనపరులని, నిరుద్యోగుల సమస్యల పట్ల గళం వినిపిస్తారని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల విజయమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. పేరాబత్తుల రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ , ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపులు , వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో , త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉండదని క్రమ సంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని పట్టభద్రులను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో మీడియం రాజు, కంగాల ప్రసాదు, మీడియం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి లోగా భద్రాచలం అంబేడ్కర్ భవనాన్ని అందుబాటులోకి తేవాలి

### నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా ఎమ్మెల్యే చొరవ చూపాలి
### మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత



**ఎటపాక / భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి లోగా భద్రాచలంలో నూతనంగా నిర్మిస్తున్న అంబేడ్కర్ భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీలో శుక్రవారం నాడు మహాజన మహిళా సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత పాల్గొని మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) నిర్మాణ పనులను వేగవంతం చేసి భవనాన్ని ప్రారంబించే విధంగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు తగిన చొరవ చూపాలని ఆమె కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) నిర్మాణంలో సంవత్సరాల తరబడి పనులు జరగడంలో జాప్యం కనిపిస్తుందని, ఇంత వరకు ఈ భవనం నిర్మాణం పూర్తిస్థాయిలో వినియో గంలోనికి తీసుకు రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న , మంత్రులు మారుతున్న , కలెక్టర్లు మారుతున్న అంబేద్కర్ భవన్ నిర్మాణంలో మాత్రం అభివృద్ధి కనిపించడం లేదని వాపోయారు. వందలాది మంది ఎస్సీ , ఎస్టీ , బీసీ పేద ప్రజలకు ఉపయోడవడే అంబేద్కర్ భవన నిర్మాణాన్ని ఎందుకు అలా వినియోగంలోనికి రాకుండా, ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితులు కనిపిస్తు న్నాయన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి లోపు అంబేద్కర్ భవన (ఎస్సీ కమ్యూనిటీ హాల్ ) నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ , ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్, భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు గద్దల కృష్ణవేణి మాదిగ , కొప్పుల నాగమణి మాదిగ , తదితరులు పాల్గొన్నారు

## రాజమహేంద్రవరం రూరల్ ఏం ఎస్ ఎల్ పాయింట్ ఆకస్మిక తనిఖీ

**బఫర్ గోడౌన్ నుంచి వచ్చే స్టాక్ నిర్ధారణ చేసుకోవాలి : ఆర్డీవో కృష్ణ నాయక్**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఎం.ఎస్.ఎల్ పాయింట్స్ నుంచి బియ్యం ప్రజా పంపిణీ కోసం సరఫరా చేస్తున్న దృష్ట్యా తూకం ఖచ్చితంగా ఉండేలా సరి చూసుకోవాలని రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం రూరల్ పరిధిలోని పౌర సరఫరాల ఎం ఎస్ ఎల్ పాయింట్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ, ఎం ఎస్ ఎల్ పాయింట్ వద్ద ఉన్న బియ్యం స్టాక్ కు సంబంధించి ప్రతి బస్తా 50 కేజీలు, గన్నీ బ్యాగు బరువు కాకుండా ఉండాలన్నారు. సాధారణంగా గన్ని బ్యాగు బరువు 580 గ్రాములు ఉంటుందని తెలిపారు. పరిశీలన సమయంలో కొన్ని బియ్యం బస్తాల బరువు 50 కేజీలు, 49.800 కేజీలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఏం ఎస్ ఎల్ పాయింట్ నుంచి చౌక ధరల దుకాణాలకి పంపిణీ చేసే విధానం లో గన్ని బ్యాగు బరువు కాకుండా 50 కేజీలు ఉండాలని తెలిపారు. బఫర్ స్టాక్ గోడౌన్ నుంచి తీసుకుని వచ్చే సందర్భం లో సరి చూసుకునే బాధ్యత ఎం ఎస్ ఎల్ పాయింట్ ఇంచార్జి దే అన్నారు. లోడ్ మొత్తం బరువును బట్టి స్టాక్ నమోదు చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రూరల్ తసీల్దార్ కుమార్, ఎం ఎస్ ఎల్ పాయింట్ ఇంచార్జి డి.టీ శ్రీనివాస్ , పౌర సరఫరాల సంస్థ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి-బైక్ ర్యాలీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మరాఠాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి సందర్భంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (హెచ్ ఆర్ సి ఐ) సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎన్ హెచ్ ఆర్ పి ఫోరమ్ సిటీ ప్రెసిడెంట్ ఆర్. సంజయ్ ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటు చేసి అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ జిజియా భాయి కుమారుడు ఛత్రపతి శివాజీ ముష్కరులతో ఓటమి ఎరుగని పోరాటం చేసి రాక్షసమతాల నుండి హిందువులను కాపాడి, హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన కారణ జన్ముడని కొనియాడారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఆ పోరాట యోధుడి జయంతి సందర్భంగా రాజమండ్రిలో విగ్రహం ఏర్పాటు చేసి అనంతరం హిందూ చైతన్య వేదిక సారథ్యంలో బైక్ ర్యాలీ నిర్వహించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక, ధర్మ వీర్, హైందవ సైన్యం, ఎబివిపి, భజరంగ్ దళ్ ప్రతినిధులు,హిందూ చైతన్య వేదిక జిల్లా కన్వీనర్ పట్నాల సూరిబాబు,రిషి,సంజయ్, కరి శ్రీనివాస్ ,లలిత్ జెన్, సత్య, ధర్మవీర్ విజయ్. జై భవాని వీర ,శివాజి, జి.ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### విలీన మండల సమస్యల పరిష్కారం కోసం
## పేరాబత్తుల రాజశేఖర్ గెలిపించండి

**- దాడి రత్నాకర్ ఎమ్మెల్సీ పరిశీలకులు**





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి తూర్పు -పచ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా చింతూరు మెయిన్ రోడ్డు లో ఉన్న పట్టభద్రులు ను కలిసి తెలుగుదేశం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ గారిని మొదటి ప్రాదన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్ అభ్యర్ధించారు, విలీన మండల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలి మాట్లాడే అవకాశం ఉంటుందని అలాగే కూటమి ప్రభుత్వం యువత కు ఉద్యోగ కల్పన, ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులకు పెన్షన్లకు గత ప్రభుత్వం కంటే మెరుగైన సేవలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగు తుంది అని, గత ప్రభుత్వ ఉద్యోగులకు పెట్టిన బకాయి 519 కోట్ల జిపిఎఫ్ బకాయిలు విడుదల చేశారని రాబోయే రోజుల్లో మరన్ని మంచి పనులు చేయడం కోసం టీడీపీ కూటమి బలపరస్తున్న అభ్య ర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అయన కోరారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు చెల్లబోయిన శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ జమాల్ ఖాన్, బూత్ ఇంచార్జ్ శీలం తమ్మయ్య, ఎస్. ఏ. ఆసిఫ్, శ్యామల వినోద్, సరియం చిట్టిబాబు, పిసం దూలయ్య, కుంజా బాల కృష్ణ, సోయం రవి, జనసేన మండల అధ్యక్షుడు మడవి రాజు తీగల రవి బేడే సతీష్, నాగేశ్వరరావు సాల్మన్ రాజు పొదిలా రామారావు, శ్రీరామ్ మూర్తి కట్టాశంకర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా
## టిడిపి నాయకుల ప్రచారం



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్ మొదటి ప్రాధాన్యత ఓటు ను గుర్తించి ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి పట్టభద్రులకు వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఐదేళ్ల పాలనలో యువత, ఉద్యోగులు, పెన్షనర్లు వ్యాపారులు, రైతులు, మహిళలు తీవ్రంగా నష్టపోయారని కాలేజీలు యూనివర్సిటీలు ప్రైవేటు విద్యాసంస్థలు విద్యాసంస్థలు దెబ్బతిన్నాయని గత ప్రభుత్వం ప్రత్యేక డీఎస్సీ జరుపుతామన్న హామీపై మాట తప్పి మడమ తిప్పడం జరిగిందని గత ప్రభుత్వాల తప్పిదాలతో అనేకమంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని కూటమి బలపరిచే అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని ఎమ్మెల్సీ నియోజకవర్గ అబ్జర్వర్ దాడి రత్నాకర్ కోరడమైనది. ఈ సందర్భంగా పట్టభద్రులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్ర మం లో కూనవరం మండలం ఎమ్మెల్సీ ఎన్నిక బూత్ ఇంచార్జ్ గడ్డిపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

### కూనవరం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం
## నిర్వహిస్తున్న సిపిఎం నాయకత్వం



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం జరిగినది. కూటమి అభ్యర్థిని గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగం లేదని, ప్రజా సమస్యలపై ప్రశ్నించడం-నిలదీయడం జరగదని, అటువంటి వారిని గెలిపిస్తే ఒరిగేదేంలేదని ఆయన అన్నారు... అందుకే శాసన మండలిలో గొంతు ఎత్తి ప్రశ్నించే వారిని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడగలిగినటువంటి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులను గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార క్యాంపెన్లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీసభ్యులు మేకల నాగేశ్వరరావు , ఆర్కుర్ సర్పంచ్ మడకం.నాగమణి, పులి.సంతోష్ సోయం.చిన్న బాబు, కారం తమ్మయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు

## రోస్టర్ పద్ధతిని తేల్చిన తర్వాతే ఏపీ గ్రూప్-2 పరీక్షల నిర్వహించాలి

**- గ్రూప్-2 అభ్యర్థులు ఆందోళన**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రోస్టర్ పద్ధతిని తేల్చిన తర్వాతే ఏపీ గ్రూప్ 2 పరీక్షల నిర్వహించాలని రాజమండ్రి లోని స్థానిక గౌతమి గ్రంథాలయం వద్ద గ్రూప్-2 అభ్యర్థులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి తమ నిరసన తెలియజేశారు.గత కొంతకాలం నుండి రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ టు అభ్యర్థులు రోస్టర్ పద్ధతిని వ్యతిరేకిస్తూ వివిధ రూపాల్లో నిరసన తెలియజే స్తున్నారు, అయినా ప్రభుత్వం స్పందించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.రోస్టర్ పద్ధతిని తేల్చిన తర్వాతే గ్రూప్ 2 పరీక్షలు జరపాలని అప్పటి వరుకు (ఈనెల 23న జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షలు) వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున గ్రూప్ టు అభ్యర్థులు నినాదాలు చేశారు. అనంతరం రాజమహేంద్రవరం జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజా ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రూప్-2 అభ్యర్థులకు తమ మద్దతు తెలియజేసి మాట్లాడుతూ రోస్టర్ విధానంపై వచ్చినటువంటి వివాదాన్ని ప్రభుత్వం వెంటనే తేల్చాలని, గ్రూప్ టు అభ్యర్థులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని, అలా చేయకుండా పరీక్షలు నిర్వహిస్తే అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యకు పరిష్కరించాలని ఏపీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్ టు మెయిన్స్ పరీక్షకు గడు ఒక్కరోజు మాత్రమే ఉండడంతో అభ్యర్థులు మానసికంగా మరింత ఆందోళనకు గురవుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ఏటువంటి వివాదాలు లేకుండా గ్రూప్2 పరీక్ష నిర్వహించి పోస్టులు భర్తీ చేయడం ద్వారా యువతకు న్యాయం జరుగుతుందని ఇటువంటి వివాదాలు మధ్య పరీక్షలు నిర్వహిస్తే అభ్యర్థుల ప్రిపరేషన్ పై కూడా పెద్ద ఎత్తున ప్రభావం పడుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే గుర్తించాలని యుద్ధ ప్రాతి పదికన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## శ్రీశైలం పుణ్యక్షేత్రాలు సందర్శన మూడు రోజుల టూర్ ప్యాకేజీ..

- రూట్ మ్యాప్:రాజమండ్రి, విజయవాడ, శ్రీశైలం తిరిగి రాజమండ్రి.
- సందర్శించే పుణ్యక్షేత్రాలు ప్రదేశాలు.
- భ్రమరాంబిక దేవి ఆలయం (శక్తి పీఠం) శ్రీశైలం.
- శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం (జ్యోతిర్లింగం), శ్రీశైలం.
- శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దేవాలయం
- శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయం
- పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు సిహెచ్ పవన్ కుమార్






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 18 సీట్లు గల మినీ వాహనం రాజమండ్రి నుండి విజయవాడ మీదుగా శ్రీశైలం వరకు టూరిస్టులు దైవ దర్శనం కొరకు ప్రత్యేక ప్యాకేజీ నిర్వహి స్తున్నామని పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు సిహెచ్ పవన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**సందర్శించే పుణ్యక్షేత్రాలు:**
భ్రమరాంబిక దేవి ఆలయం (శక్తి పీఠం) శ్రీశైలం,శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం (జ్యోతిర్లింగం), శ్రీశైలం, శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దేవాలయం,శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయం సందర్శించి తిరిగి రాజమండ్రి చేరుకుంటారని తెలిపారు. టూరిస్టులు పర్యటనలో భాగంగా వాహనం సాయంత్రం నాలుగు గంటలకు రాజమండ్రి పర్యాటకశాఖ కార్యాలయం నుండి బయలుదేరి రాత్రి 9 గంటలకు విజయవాడ హరిత బెర్మ్ పార్క్ కు చేరుకొని అక్కడ యాత్రికులను పికప్ చేసుకోవడం జరుగుతుంది, అనంతరం రాత్రి 10 గంటలకు విజయవాడ నుండి బయలుదేరి..రెండో రోజు ఉదయం ఎనిమిది గంటలకు శ్రీశైలం చేరుకుంటుం దన్నారు. అనంతరం భ్రమరాంబిక దేవి ఆలయం (శక్తి పీఠం) శ్రీశైలం, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం (జ్యోతిర్లింగం), శ్రీశైలం, శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దేవాలయం,శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయం సందర్శించి తదుపరి రాత్రి 10 గంటలకు త్రిపురాంతకం నుండి విజయవాడ బయలుదేరుతుంది. మూడో రోజు మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ చేరుకొని అక్కడ యాత్రికులను దించి సాయంత్రం ఐదు గంటలకు రాజమండ్రి చేరుకోవడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.ఈ పర్యటనలో మొత్తం 900 కి. మీ. ఉంటుందని, ఒక్కొక్క టూరిస్ట్ కు ప్యాకేజీ ధర పెద్దలకు రాజమండ్రి నుంచి.. రు. 4360/-లు. పిల్లలు రు. 3490/- విజయవాడ నుంచి రు. 3490/-లు. పిల్లలు రు. 2550/- ఉంటుందని ఆయన తెలిపారు.దైవ దర్శనానికి వెళ్లేటప్పుడు ఒక మహిళా భక్తురాలు చీర లేదా చుడీదారు చున్నీతో ధరించవచ్చు. అయితే ఒక పురుష భక్తుడు దోతీ లేదా లుంగీని ఉత్తరీయం లేదా కుర్తా- పైజామాతో ధరించవచ్చుని, ఏదైనా దేవాలయాల వద్ద టాన్సరింగ్ ఛార్జీలు, ఏదైనా ఉంటే మార్గంలో ఆహారం, మొదలైనవి పర్యాటకులు (లు) మాత్రమే భరించాలన్నారు. బుకింగ్ కోసం దయచేసి ఐ అర్ ఓ, ఏ పి టూరిజం: 9848629341ను సంప్రదించవలననే ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# గట్టి కంటెంట్‌తోనే సంబరాల ఏటి గట్టు..!



మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ నెక్స్ట్ సినిమా సంబరాల ఏటి గట్టు భారీ స్కేల్‌లో తెరకెక్కుతుంది. ఈ సినిమా అనౌన్స్ మెంట్ తోనే ఫస్ట్ గ్లింప్స్ తో సర్‌ప్రైజ్ చేశారు మేకర్స్. ముఖ్యంగా తేజ్ మేకోవర్ మాస్ లుక్ అదిరిపోయాయి. మెగా ఫ్యాన్స్ సాయి తేజ్ నుంచి కోరుకుంటున్న మాస్ మూవీ ఇన్నాళ్లకు సెట్ అయ్యింది. సాయి ధరం తేజ్ కూడా సంబరాల ఏటి గట్టుని చాలా ప్రెస్టీజియస్ గా తీసుకున్నాడు. తొలి సినిమానే అయినా గ్లింప్స్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించాడు డైరెక్టర్ రోహిత్. సంబరాల ఏటి గట్టు కథ కామీషు ఏంటన్నది పక్కన పెడితే కచ్చితంగా ఆడియన్స్ కు ఒక మంచి మాస్ బొమ్మ చూపిస్తారని మాత్రం అర్థమవుతుంది. ఈ సినిమాలో తేజ్ పూర్తి మాస్ మేక్ అవర్ తో కనిపించనున్నాడు. విరూపాక్ష, బ్రో సినిమాల తర్వాత తేజ్ ఎలాంటి సినిమా చేయాలని ఫ్యాన్స్ అనుకుంటున్నారో అలాంటి సినిమానే సంబరాల ఏటి గట్టు అవుతుంది. తేజ్ సినిమా సెట్స్ నుంచి వస్తున్న టాక్ ప్రకారం చూస్తే గట్టి కంటెంట్‌తోనే సంబరాల ఏటి గట్టు సినిమా వస్తుందని అనిపిస్తుంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ టీజర్‌తోనే సర్ ప్రైజ్ చేయగా నెక్స్ట్ అప్డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఐతే ఈ సినిమా విషయంలో తేజ్ తన మాక్సిమం బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టేస్తున్నారని తెలుస్తుంది. మెగా మేనల్లుడు సాయి తేజ్ చేస్తున్న ఈ మెగా మాస్ అటెంప్ట్ ఏ మేరకు ఆడియన్స్‌కు రీచ్ అవుతుందో చూడాలి. సాయి తేజ్ ఇప్పటివరకు కంప్లీట్ మాస్ సినిమా చేయలేదు. ఇప్పటివరకు అతను చేసిన సినిమాలన్నిటితో పోలిస్తే ఇది పూర్తిస్థాయిలో మాస్ టార్గెట్‌తో వస్తుందని తెలుస్తుంది. ఈ సినిమా దసరా రిలీజ్ టార్గెట్‌తో వస్తుందని టాక్. ఐతే ఇప్పటికే దసరా బరిలో బాలయ్య అఖండ 2ని రిలీజ్ లాక్ చేశారు. మెగా హీరోల సినిమాలు ఈమధ్య ఆశించిన ఫలితాన్ని అందుకోవట్లేదు. అందుకే ఇప్పుడు అందరు హిట్ టార్గెట్‌తోనే సినిమాలు చేస్తున్నారు. అందులో తేజ్ మాత్రం సంబరాల ఏటి గట్టితో భారీ టార్గెట్ పెట్టుకున్నాడు.

# ఈ వారం ఓటీటీ సినిమాలు ఇవే

ఈవారం కూడా టాలీవుడ్ బాక్సాఫీస్ ముందుకు పెద్ద సినిమాలు రావడం లేదు. చిన్న సినిమాలు, డబ్బింగ్ సినిమాలు ఉన్నాయి. ఒకటి రెండు కాస్త బజ్ ఉన్న సినిమాలు అయినా జనాలు వాటిని థియేటర్‌కు వెళ్లి చూస్తారా అనేది తెలియాల్సి ఉంది. సూపర్ హిట్ టాక్ దక్కించుకుని, కంటెంట్ పరంగా బలంగా ఉందని టాక్ వస్తే అప్పుడు థియేటర్‌లకు జనాలు క్యూ కట్టే అవకాశాలు ఉన్నాయి. ఈసారి ఎలాగూ పెద్ద సినిమాలు థియేట్రికల్ రిలీజ్ కాలేదు. కనుక ఓటీటీలో సినిమాలను ప్రేక్షకులు ఎంజాయ్ చేసేందుకు ఆసక్తి చూపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈవారం ఓటీటీ సినిమాల జాతర మొదలైంది.



గత రెండు రోజుల నుంచే పలు వెబ్ సిరీస్‌లు, సినిమాలు, షోల స్ట్రీమింగ్ ప్రారంభం అయింది. నేటి అర్ధరాత్రి నుంచి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందిన డాకు మహారాజ్ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. నెట్‌ఫ్లిక్స్ ద్వారా ఈ సినిమాను ప్రేక్షకులు చూడవచ్చు. సంక్రాంతి కానుకగా వచ్చిన డాకు మహారాజ్ సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.150 కోట్లకు మించి వసూళ్లు రాబట్టింది. అందుకే ఈ సినిమాను ఓటీటీలో చూడటం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు డాకు మహారాజ్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ మొదలైంది. జీ5లో క్రైమ్ బీట్ అనే వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. ఆసక్తికర కథ కథనంతో ఈ సిరీస్ సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. ఇక ఈటీవీ విన్ ఓటీటీలో సమ్మేళనం అనే తెలుగు సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. ఫిబ్రవరి 20 నుంచే ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలైంది. జియో హాట్ స్టార్ ద్వారా ది వైట్ లోటస్ వెబ్ సిరీస్, ఊప్స్ అబ్ క్యా వెబ్ సిరీస్‌తో పాటు ఆఫీస్ అనే వెబ్ సిరీస్ సైతం స్ట్రీమింగ్ అవుతున్నాయి. ఈ మూడు వెబ్ సిరీస్‌లు ప్రేక్షకులకు ఈ వారం వినోదాన్ని అందించబోతున్నాయి.

సినీ వాయిస్ CINEMA

# ఫోటోషూట్‌లో అబ్బురపరిచిన పంజాబీ స్టార్ !



35 ఏళ్ళ వయసులో, రామరాజ్య, ఇష్క్ బ్రాందీ, మరియు రంగ రంగ వైభవంగా (2022 తెలుగు సినిమా) వంటి చిత్రాలలో తన నటనకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ పంజాబీ నటి శోభితా రాణా తన తాజా ఫోటోషూట్‌తో అలలు సృష్టిస్తోంది. ఆమె ఇటీవలి చిత్రాలు ఆమెను ఫ్యాషన్ బికినీలో ప్రదర్శించాయి, ఇక్కడ ఆమె సహజమైన దయ మరియు డైనమిక్ ఆకర్షణ పూర్తి ప్రదర్శనలో ఉన్నాయి. తరుణ్ అగర్వాల్‌ను వివాహం చేసుకున్న శోభిత, ఈ చిత్రాలలో గాంభీర్యంతో పాటు చక్కదనం మిళితం చేసి, ఆమె కాదనలేని ఆకర్షణ మరియు ఆకర్షణను నిరూపించుకుంది. శోభిత ప్రతిభ మరియు ఆకర్షణీయమైన స్క్రీన్ ఉనికిని ఆమె అభిమానులు మరియు విమర్శకులు చాలా కాలంగా గుర్తించారు. ఆమె తన నటనతో ప్రేక్షకులను ఆకర్షించగల సామర్థ్యం స్పష్టంగా ఉంది, దక్షిణ భారత సినిమాలో ఆమె గొప్ప పాత్రలకు అర్హురాలని చాలా మంది వాదించారు. నటిగా ఆమె బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తూ, ఆమె విస్తృతమైన పాత్రలు మరియు కథనాలను అన్వేషించడం కోసం వారు ఎదురు చూస్తున్నారు. ఆమెకు బలమైన అభిమానుల సంఖ్య ఏర్పడటంతో, వినోద పరిశ్రమలో శోభిత కెరీర్ ఆశాజనకంగా ఉంది. నటిగా ఆమె అసాధారణమైన లక్షణాలు ఆమె పాత్రలకు ప్రత్యేకమైన మనోజ్ఞతను తీసుకురావడమే కాకుండా వీక్షకులను శాశ్వత ముద్రతో ఉంచుతాయి. శోభితా రానా కొత్త మరియు వైవిధ్యమైన ప్రాజెక్టలను చేపడుతున్నందున, ఆమె ఏమి ప్రదర్శిస్తుందో అనే దాని చుట్టూ ఎదురు చూపులు పెరుగుతూనే ఉన్నాయి.

# మహిళా సంరక్షణ సదస్సు

**- సీఐ పీ.దొర రాజు**



**కపిలేశ్వరపురం మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** కపిలేశ్వరపురం మండలం నల్లూరు గ్రామంలో లిల్లీ ప్యాక్ హెూమ్, బాలికల హాస్టల్లో మహిళా సంరక్షణపై అవగాహన సదస్సును సిఐ పీతల దొర రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దొర రాజు మాట్లాడుతూ మనం ఏ స్థాయిలో ఉన్నాము అనేది కాదు మనం ఏ స్థాయిలో ఉండాలో మనమే నిర్ణయించుకోవాలని దానికి అనుగుణంగా మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లే విధంగా చదువుకోవాలన్నారు. చదువుకునే వయసులో చదువు మీద దృష్టి పెడితే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెడు స్నేహాలు జోలికి పోకుండా ఉండాలని అన్నారు. విద్యార్థి దశలో సోషల్ మీడియా జోలికి వెళ్ళరాదన్నారు, ప్రస్తుత విద్యా వ్యవస్థలో మార్పులు వలన డిజిటల్ ఆన్లైన్ క్లాసులు ఆవశ్యకత ఉన్నందున అవసరం మేరకు విజ్ఞాన్నాన్ని పెంపోందించుకోవడానికి మాత్రమే ఉపయోగించ్చాలన్నారు. పబ్లిక్ పరీక్షల సమయం ఆసన్నమైనందున బాగా చదివి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణతలు అవ్వాలని అన్నారు.తధానంతరం ఆర్గనైజర్ జి విజయ కాంతిని నాలుగురితో ప్రారంభించి నేడు 56 మందితో దిగ్విజయంగా మహిళా హాస్టల్ నిర్వహిస్తున్నందున అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగర ఎస్సై, ఏఎస్ఐ, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అనారోగ్య బాధితుని పరామర్శించిన చిలుకూరి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామానికి చెందిన అనారోగ్య బాధితుడిని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి. రామ్‌కుమార్ పరామర్శించారు. స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకుడు దాకే కృష్ణారావు తన అనారోగ్యం కారణంగా ఇటీవల చికిత్స చేయించుకున్నారు. చెందుర్తి గ్రామంలోని ఆయన స్వగృహాన్ని రామ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. కృష్ణారావును పలకరించి పరామర్శించి అయన యోగక్షేమాలను రామ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. బాధితునికి పార్టీ తరపున అండగా ఉంటామని చిలుకూరి ధైర్యం చెప్పారు.

# పెదపూడి ఆటోడ్రైవర్ నిజాయితీ

**- ఆటోలో వదిలివేసిన 10 కాసుల బంగారు నగలతో ఉన్న బ్యాగ్ ను పోలీస్ లకు అందచేత**

**- ఆటోడ్రైవర్ రామకృష్ణ నిజాయితీని అభినందించి, సన్మానం చేసిన జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్**

**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరంకు చెందిన ఊర సుధ తన కుటుంబ సభ్యులతో నిన్న కాకినాడలో బంధువుల వివాహమునకు హాజరై తిరిగి అన్నవరం వెళ్ళడానికి గాను సర్పవరంలో దిగి, ఆటోలో నగలతో ఉన్న బ్యాగ్ మరచిపోయారు ఆటోలో బ్యాగ్ మరిచి పోయిన విషయం తెలుసుకుని, వెంటనే సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. వెంటనే సర్పవరం ఎస్సై పి.శ్రీనివాస్ కుమార్, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఆటోను పెదపూడి లో గుర్తించి, పెదపూడి ఎస్సైకి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పెద్దపూడి ఎస్సై కె.రామారావు వెంటనే ఆ ఆటో గురించి వెతకడం తెలుసుకున్న డ్రైవర్ రామకృష్ణ తన ఆటోలో వదిలివేసిన బ్యాగ్ ను గుర్తించి పెదపూడి ఎస్సైకి అందజేశారు.బంగారం నగలతో ఉన్న బ్యాగ్ ను స్వాధీనం చేసుకుని సుధకు జిల్లాఎస్పీ ద్వారా అందజేశారు ఆటో డ్రైవర్ నిజాయితీతో నగల బ్యాగ్‌ను తిరిగి



అందజేసిన పెదపూడికి చెందిన ఆటోడ్రైవర్ యర్రంశెట్టి రామకృష్ణ, పెదపూడి ను అభినందించి, సన్మానం చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, తాము ఆటోలో వదిలేసిన నగల బ్యాగును బాధ్యతతో వెతికి తమకు అప్పగించిన సర్పవరం పెదపూడి పోలీసులకు, కాకినాడ జిల్లా ఎస్పీ వారికి మరియు ఆటో డ్రైవర్ రామకృష్ణ కి, ఊరా సుధ, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు




**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ.కమ్యూనిటీ పారామెడిక్స్,ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ దిపీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రామచంద్రపురం మండలం ఆధ్వర్యంలో శుక్రవారం మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ద్రాక్షారామలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఆవరణలో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు.పీఎంపీ సభ్యురాలు జమీల సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ విశ్రాంత వైద్యాధికారి,సైకాలజిస్ట్,అసోసియేషన్ ముఖ్య సలహాదారు డాక్టర్ ఎంవీఆర్ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల సమయంలో భయం ఆందోళన లేకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉత్తీర్ణత సాదించడం చాలా సులభం అని అన్నారు.విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేసారు. తల్లిదండ్రులను గురువులను గౌరవించడం అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ రత్న పద్మావతి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం నిర్వహించి స్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు పిఎంపి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బళ్ళా శ్రీనివాసరావు, పి దేవానందం మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ఉత్సాహంగా ఉండుటకు వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన సదస్సులో విద్యార్థులు పాల్గొనాలని,ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

కోనసీమ జిల్లా కోశాధికారి, మండల కార్యదర్శి మట్టా వీరబాబు, ఎస్ఎమ్సీ చైర్మన్ కే.నాగజ్యోతి, వైస్ చైర్మన్ పి మాణిక్యాంబ, గ్రామ పెద్దలు నామా వెంకన్న, ఉపాధ్యాయులు కె.శ్రీమన్నారాయణ, జీవీఎస్ సుబ్రహ్మణ్యం, అరవ విస్సు,జీ సత్తిబాబు, ఎస్ఎమ్సీ సభ్యులు అంజిబాబు, సురేష్, శివ, హీరా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com